

16లో...

## ప్రజా సంక్షేమమే భారత రాజ్యాంగ లక్ష్యం

- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 27, నవంబర్ 2022 16 పేజీలు



# గొత్తికోయల.. గ్రామ బహిష్కరణ



చంద్రుగొండ, ప్రబాతవార్త:

మండలంలోని బెండాలపాడు పంచాయతీ నుంచి ఎర్రబోడులో నివసిస్తున్న గొత్తికోయలను ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు హత్యను ఖండిస్తూ బెండాలపాడు గ్రామ పంచాయతీ నుంచి గ్రామ బహిష్కరణ చేసేందుకు తీర్మానించారు.

8లో...



కన్నెర్రచేసిన ఆంధ్ర, తెలంగాణ అధికారులు

ఇసుక ర్యాంపు అక్రమాలపై ఉద్యమానికి సిద్ధమవుతున్న ఆదివాసీ సంఘాలు

పర్యావరణ శాఖ అనుమతులు లేవన్న ఆంధ్ర మైనింగ్ అధికారులు

గుండాల ఇసుక ర్యాంపు

# బంద్

వివరాలు 2లో..

భద్రాచలం, ప్రభాతవార్త :

**భద్రాచలం సరిహద్దు ప్రాంతమైన ఎటపాక మండలం గుండాల ఇసుక ర్యాంపు అక్రమాలపై శనివారం ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనాలకు ఇటు తెలంగాణ అధికారులు .. అటు ఆంధ్ర అధికారులు ఇసుక ర్యాంపు నిర్వహాకులపై కన్నెర్ర చేశారు. దీనితో జరిగిన అక్రమాలు బయట పడతాయన్న భయంతో హుటాహుటిన ఇసుక ర్యాంపును మూసివేస్తూ వారికి సంబంధించిన భారీ యంత్రాలను, లారీలను అటు నుండి తరలించారు.**

ఎటువంటి అనుమతులూ లేకుండా అధికారులకు తాయిలాలు ముట్టచెపుతూ యథేచ్ఛగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపు గుత్తేదారులపై వార్త కథనంలో వచ్చిన అంశాలను పరిగణలోకి తీసుకుని అటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారులు, ఇటు తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. దీనితో ఇన్ని రోజుల జరిగిన బాగోతం బయట పడుతుందనే భయంతో ర్యాంపు నిర్వహకులు ర్యాంపును మూసివేసినట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

వార్త ఎఫెక్ట్

-ఇసుక ర్యాంపు అక్రమాలపై ఉద్యమానికి సిద్ధమవుతున్న ఆదివాసీ సంఘాలు

ఏజెన్సీ ప్రాంతమైన

## తల్లి, బిడ్డ సంక్షేమమే..

# ప్రభుత్వ లక్ష్యం



వైద్య విభాగం, నవంబర్ 26, ప్రభాతవార్త ః

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 24కోట్ల వ్యయంతో 44 ప్రభుత్వ ఆస్పత్రులు, 56ఆధునిక టఫా స్కానింగ్ మిషన్లను ఏర్పాటు చేశారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ అన్నారు. శనివారం ఖమ్మంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులలో రూ. కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన 2టిపా నిర్ధారణ పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అందుకు తగ్గట్లుగా వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రూ. కోటి వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన టీఫా (టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫ్యూటల్ ఎనామిలీస్

రాష్ట్రంలో రూ. 20కోట్ల వ్యయంతో ఆత్యాధునిక పరికరాలు

వైద్య రంగంలో 3వ స్థానం

44 ఆస్పత్రులలో ఆధునిక టిపా మిషన్లు

రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్

2లో...



# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

2లో...

-ముగ్గురు మావోయిస్టులు మృతి



2లో...

## కేసీఆర్ మొదట మోసం చేసింది

# భద్రాద్రి రాముడినే

-చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చినోడు .. ఆ 5 పంచాయతీలను ఎందుకు తేలేకపోతుండు

-రామాలయంలో 214 సంవత్సరాల నాటి నాణెం కనిపిస్తుంది కానీ .. 2014లో కేసీఆర్ ఇచ్చిన హామీ కనిపియట్లే

-ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల గొంతు పిసికేసిన కేసీఆర్

-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నాటికి కేసీఆర్ ఆస్తులు రూ.46లక్షలు .. ఇప్పుడు రూ.4లక్షల కోట్లు

-ఆదివాసీలకు రెండు సెంట్ల భూమి లేదు .. కేసీఆర్ కుటుంబానికి లక్షల ఎకరాల భూమి

-ఫారెస్టు అధికారి హత్యకు కారణం కేసీఆర్

-తీన్మార్ మల్లన్న

# గుండాల ఇసుక ర్యాంపు బంద్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీలో గోదావరి నదీ తీరంలో నిర్వహిస్తున్న ఇసుక ర్యాంపు ఏజెన్సీ చట్టాలకు పూర్తి విరుద్ధంగా పెసా చట్టాన్ని తృంగలో తొక్కి ధనార్జనే ధ్యేయంగా నిర్వహిస్తున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా అన్ని అనుమతులు ఉన్నాయని తెలుపుతూ అధికారులను ప్రలోభాలకు గురిచేస్తూ యద్ధేచ్ఛగా కోట్లాది రూపాయలు వెనుకేసుకున్న గుత్తేదారులపైన, ఈ అవినీతికి సహాయసహకారాలు అందించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున చింతూరు, ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడుతామని ఆదివాసీ గిరిజన సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రెండు సంవత్సరాల నుండి ఈ ఇసుక ర్యాంపు నందు జరిగిన అక్రమాలపై చింతూరు డివిజన్ సబ్ కలెక్టర్ మరియు ఐటిడిఏ పీవో ఫర్మన్ అహ్మద్‌ఖాన్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పూర్తి విచారణ చేపడితే అనేక అక్రమాలు బయటపడతాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-పర్యావరణ శాఖ అనుమతులు లేవన్న ఆంధ్ర మైనింగ్ అధికారులు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మైనింగ్ శాఖ ఏడీ విష్ణు శనివారం యటపాక మండలంలో పర్యటించి అనంతరం వార్త కథనాలలో వచ్చిన ఇసుక మాఫియా అక్రమాలపై దృష్టి కేంద్రీకరించి గుండాల ఇసుక ర్యాంపును పరిశీలించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏడి విష్ణును ప్రభాతవార్త గుండాల ఇసుక ర్యాంపు అక్రమాలపై వివరణ కోరగా ఈ ర్యాంపుకు సంబంధించి పర్యావరణ అనుమతులు సమయం ముగిసి చాలా కాలం అయినా మాట వాస్తవమేనని, మరలా అనుమతుల పునరుద్దరణ కొరకు గుత్తేదారుడు ధరఖాస్తు చేసుకున్నాడని తెలియజేశారు. ఇట్టి ధరఖాస్తు పరిశీలనలో ఉందని అనుమతులు రాకుండా ఇసుక ర్యాంపు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని దీనిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# తల్లి, బిడ్డ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

స్కానింగ్ పరికరాన్ని మంత్రి పువ్వాడ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఏటా వేలాది మంది చిన్నారులు ఏదో ఒక లోపంతో పుడుతున్నారని, ఈ సమస్యను అధిగమించి తల్లిబిడ్డల ఆరోగ్యాన్ని పరిరరక్షించేందుకు ప్రభుత్వం సరికొతనత ఆలోచన చేసిందన్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిసూనత రూపొందించిన టిఫా స్కానింగ్ పరికరం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా తల్లి, బిడ్డ సంరక్షణకు సర్కారు పెద్దపీట వేసిందన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 20కోట్లతో మొత్తం 44ప్రభుత్వ ఆస్పత్రుల్లో 56ఆదునిక టిఫా స్కానింగ్ మిషన్లు లాంచనంగా ప్రారంభించామన్నారు. నెలకు ం20వేల మంది గర్భిణీలకు స్కానింగ్ చెసే వెసులుబాట ఉందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ప్రైవేట్‌లో 2-3 వేలు అయ్యే స్కానింగ్ ఇక మీదల ఉచితంగా సర్కారు ఆస్పత్రులలో అందుబాటులో ఉండనున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రతి సామాన్యులకు చేరువైందని అన్నారు. అవసరమైన వారికి టిఫా స్కానింగ్ చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పరీక్ష ద్వారా బిడ్డకు ఉన్న లోపాలను గర్భస్థ దశలోనే గుర్తించేదకు, తద్వారా తగు వైద్యం అందించేందకు వీలుంటుందన్నారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ తాజాగా ఆదేశాల ప్రకారం ఈ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టిఫా స్కానింగ్ ద్వారా 18-22 వారాల మధ్య పిండాన్ని స్కాన్ చేస్తారని శిశువు అవయవ క్రమం ఏర్పడే దవలోనే లోపాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని, ఇలా గుర్తించిన సమస్యలకు మందులు వాడొచ్చునని, లేదా అవకాశముంటే వైద్యుల సలహా మేరకు తదుపరి వైద్య సలహాలు పాటించి ఈ సమస్య నుండి అధిగమించే వీలుంటుందన్నారు. ప్రతి 100మంది గర్భిణీల్లో 7శాతం మందిలో లోపాలుండే అవకాశం ఉంటుందని, వైద్య నిపుణులు చెబుతున్నారని, వీళ్ళందరికి టిఫా స్కానింగ్ చేసి ఆ లోపాలను సరిదిద్దుతారని వివరించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

**చర్ల ప్రభాతవార్త:**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా మిర్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పామ్రా అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా నిత్యం కూబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. అందులో భాగంగా పామ్రా అటవీ ప్రాంతంలో



మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో అటవి ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన డిఆర్‌జి ఎస్‌టీఎస్ సిఆర్‌పిఎఫ్ బలగాలకు శనివారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసపడంతో ఎదురు కాల్పులు జరిగాయి. ఇరువర్గాల మధ్య సుమారు గంటపాటు కాల్పులు జరిగినట్లు సమాచారం. కాల్పుల అనంతరం పరిసర ప్రాంతాల్లో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. ఇందులో ఇద్దరు పురుషులతో పాటు మరో మహిళా మావోయిస్టు ఉన్నట్లు తెలిసింది. ఘటనా ప్రాంతంలో 303 రైఫిల్ ఇతర ఆయుధ సామాగ్రి లభ్యమయ్యాయి. మావోయిస్టు కోసం కూబింగ్ కొనసాగుతుందని, బీజాపూర్ ఎస్పీ హర్షవర్షన్ తెలిపారు. ఈ ఎదురు కాల్పులను ఆయన దృవీకరించారు.



# నిత్య జీవితంలో సైన్సు పాత్ర ఎంతో ముఖ్యం

**- సైన్స్ ఫెయిర్ ముగింపు సభలో మంత్రి పువ్వాడ**

**- సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను కొనియాడిన వక్తలు**

**ఇల్లెందు, ప్రభాతవార్త :**

నేటి జీవన విధానంలో మానవ నిత్య జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో ఉందని, విద్యార్థి దశ నుంచే వారిలోని సృజనాత్మకను, నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉందని రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమానికి మంత్రి పువ్వాడ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 674 మంది విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల వైజ్ఞానిక యంత్రాలు, పరికరాలను ఆయన సందర్శించారు. వారి ప్రతిభను చూపి మంత్రి అబ్బురపడి అభినందించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఇలాంటి సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక, పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కూడా తమ పరిశోధనల ద్వారా మానవాలికి ఉపయోగపడే పరిజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసేలా ఉండాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని, వాటిన అధిగమించేందుకు కష్టపడిచదివి గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందన్నారు. వారికి మనం చేయూతనిస్తూ ప్రోత్సహించి వారి లక్ష్యాలను చేరేలా మన వంతు బాధ్యత నిర్వర్తించాలని మంత్రి సూచించారు. కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి అనుదీప్ దురిశెట్టి అధ్యక్షత వహించగా, పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాతా మధు, ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, ఎస్పీ వినీత్, డీసీసీబి డైరెక్టర్ కూరాకుల నాగభూషణం, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు ఉమాదేవి, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు తదితరులు పాల్గొనగా, గత మూడు రోజులుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, అతిథులకు ఎమ్మెల్యే హరిప్రియ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కంటే అద్భుత ఏర్పాట్లను ఇల్లెందులో ఏర్పాటు చేశారని వైజ్ఞానిక ప్రదర్శనకు వచ్చిన వారు కొనియాడారు.

# కేసిఆర్ మొదట మోసం చేసింది భద్రాద్రి రాముడినే

**భద్రాచలం, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మాట అటు ఉంచితే భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయిస్తా అని చెప్పి ఆ మాటను నీటిమూటలు చేశాడని సామాజిక తెలంగాణ పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న ఎద్దేవా చేశారు. శనివారం భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో 7200 కీ.మీ పాదయాత్రను ఉద్దేశించి 7200 పాదయాత్ర రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి భూమయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా భద్రాద్రి చేరుకుని తీన్మార్ మల్లన్న మొదటుగా భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శనంగా చేసుకుని సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ .. కంచర్ల గోపన్న ఎలాగైతే తానీషా నాయకత్వంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంను నిర్మించారో అదే స్పూర్తితో భద్రాచలం రాముల వారి నుండే ఈ 7200 పాదయాత్ర మొదలుపెడుతున్నా అని అన్నారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుంటానికి వెళ్ళాను. దేవస్థాన ఆవరణలో మ్యూజియం ఉంది. ఒక్కసారి చూద్దామని ఆ మ్యూజియంలోకి వెళ్ళగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి 1818వ సంవత్సరంగా ఈస్ట్ ఇండియా వారు ఇచ్చిన నాణెం ఉంది. 1818వ సంవత్సరంలో ఇచ్చిన నాణెం అంటే ఆ నాణెం ఇచ్చి 214 సంవత్సరాలు అవుతుందని, అన్ని సంవత్సరాల క్రితం ఇచ్చిన నాణెం కనిపిస్తుందని కానీ 2014వ సంవత్సరంలో కేసిఆర్ ఇచ్చిన హామీలు కనపడడం లేదని అన్నారు. కేసిఆర్ ఎప్పుడు ప్రసంగాలలో తెలంగాణ రాష్ట్ర సాధనలో నా ప్రాణం పణంగా పెట్టి పోరాడని, సావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించానని చెపుతాడు. మరి అంత పెద్ద తెలంగాణను సాధించిన కేసిఆర్ ఆంధ్రాలో విలీనమైన 5 గ్రామపంచాయతీలను ఎందుకు తిరిగి తెలంగాణకు తీసుకురాలేకపోతున్నాడని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ముందు కార్పొరేట్ విద్య లేకుండా చేస్తా అని ప్రగల్బాలు పలికిన కేసిఆర్ ప్రస్తుతం మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి విద్యాసంస్థలకు అనుమతులు ఇస్తూ ఇంకా కొత్తరకం కార్పొరేట్ విద్యావిధానాన్ని రూపొందిస్తున్నారని, దీనికి సంబంధించిన ఫైల్ కూడా గవర్నర్ దగ్గర ఉందని, వాటికి కూడా ఇవ్వాలో .. రేపో అనుమతులు వస్తాయని మండిపడ్డారు. కార్పొరేట్ విద్యను ప్రొత్సహిస్తూ .. ప్రభుత్వ విద్యకు రూపుమాపు లేకుండా చేసి విద్యను వ్యాపారం చేసేందుకు పడగలెతుత్తున్నారని ఆరోపించారు. ఇక ప్రభుత్వ దవాఖానాల మాటకొస్తే కరోనా సమయంలో కరోనా బాధితులు ప్రభుత్వ దవాఖానాలో చేరి పడిన ఘోష వర్ణనాతీతం అని అన్నారు. రాబోయే తెలంగాణలో ఒక్క కార్పొరేట్ విద్యాసంస్థ కానీ, దవాఖానా కానీ లేకుండా అన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చే విధంగా కల కంటున్నామని ఆ నిజం చేస్తామని అన్నారు.

**-ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తారా ...?**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అవినీతి బాగోతాలపై ప్రశ్నించినా, ధర్నాలు చేసినా అక్రమ కేసులు బనాయిస్తున్నాడని, అవినీతి అక్రమాలను వెలుగులోకి తెచ్చినందుకు నాపై 50 కేసులకు పైగా పెట్టాడని తీన్మార్ మల్లన్న అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ధర్నా చేసే హక్కు లేదా అని,ధర్నాలు, నిరసనలు చేస్తే కేసులు బనాయిస్తారా అని ప్రశ్నించారు. అదే తెలంగాణ రాష్ట్రం రాకముందు అప్పటి ప్రభుత్వం ధర్నాలు చేసిన వారిని జైలు పెడితే ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించేది కాదని అన్నారు. న్యూజిల్యాండ్, యూరప్ లాంటి దేశాలలో అవినీతి ఉండదని, ఎందుకంటే అక్కడి ప్రజలు ఓటు వేసి ఒక ప్రజాప్రతినిధిని ఎంచుకుని ఆ ప్రజాప్రతినిధి అవినీతి చేస్తున్నాడని తెలిస్తే వేసిన ఓటును వెనక్కు తీసుకుని అవకాశం కూడా ఉందని, అటువంటి పద్ధతి తెలంగాణ రాష్ట్రంలో తీసుకువచ్చి కేసిఆర్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు.

**-ఎఫ్ఆర్‌వో హత్యకు కేసిఆర్‌నే కారణం**

గతంలో ఒక ఊరిలో 100 రోజులకో పంచాయతీ ఉండేదని కానీ నేడు ఒక్కో ఊరిలో రోజుకు 100 పంచాయతీలు, గొడవలు ఉంటున్నాయని, ఎక్కడ చూసినా హత్యలు, హత్యయత్నాలని తీర్మాన్ మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల చంద్రుగొండలో కూడా జరిగింది ఇదేనని, ఫారెస్టు అధికారి హత్యకు కేసిఆర్‌నే కారణమని అన్నారు. ఆదివాసీ గిరిజనులకు పోడు భూములన్నింటికి పట్టాలిస్తాం.. దున్నేవాడిది భూమి అని ప్రగల్భాలు పలికి మళ్ళీ హరితహారం పేరుతో అటవీ భూములను ఫారెస్టు ఆధీనంలోకి తీసుకోవాలని ఫారెస్టు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ఆదివాసీ గిరిజనుల మధ్య ఫారెస్టు అధికారుల మధ్య చిచ్చు పెడుతున్నాడని ఆరోపించారు. కేసిఆర్ నిర్లక్ష్యపు వైఖరికి ఫారెస్టు అధికారి మృతిచెందాడని, ఈ హత్యకు కారణం ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు.

**-కేసిఆర్‌ను గద్దె దించినాకే .. నేను ఇంటికి పోయేది ..**

కేసిఆర్ ఆస్తుల వివరాలు 2004లో రూ.40లక్షలు ఉండేవని, ఇప్పుడు 2022లో రూ.4లక్షల కోట్లకు పెరిగాయని ఇది ఎవరి సొమ్ము ప్రజల రక్తాన్ని పీల్చిన సొమ్మని, కేసిఆర్‌కు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నది 7200 ఇండ్లు అని ఆ ఇండ్ల గుట్టు రట్టు చేసి కేసిఆర్‌ను గద్దె దించే వరకు నేను ఇంటికి పోయేదేలేదు అని తీర్మాన్ మల్లన్న అన్నారు.

**-ఉద్యమగడ్డపై రాక్షస రాజ్యాన్ని కూల్చే రోజు వచ్చింది**

ఉద్యమ గడ్డపై రాక్షస రాజ్యాన్ని కూల్చే రోజు ఆసన్నమైందని తీన్మార్ మల్లన్న అన్నారు. నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, సత్వర న్యాయం, అవినీతి రహిత నవ సమాజ నిర్మాణ కోసం రండి ... కదలిరండి .. అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల తలరాతలు మారే సమయం ఆసన్నమైందని, సాంప్రదాయ రాజకీయాలకు స్వస్తి పలుకుతూ నూతన ప్రజాపోరులో భాగస్వాములు కావడానికి బయలుదేరిన 7200 పాదయాత్రలో ప్రజలందరూ భాగస్వాములై కేసిఆర్ చేస్తున్న అవినీతి అక్రమాలను ఎండగట్టాలని అన్నారు. మళ్ళీ జన్మ ఉంటుందో .. ఉండదో తెలీదూ కానీ .. ఈ జన్మలో ప్రజల కోసం చేసి వారి గుండెల్లో గూడు కట్టుకునేలా చేద్దామని తీన్మార్ మల్లన్న కార్యకర్తలకు, యువకులు, ప్రజలకు, మేధావులకు, మహిళలకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్



**కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్‌ను ప్రభుత్వం సరాఫరా చేస్తుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు స్పష్టం చేశారు.కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ తండాలో ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో రైతులకు కెపాసిటర్ల వినియోగంతో కలిగే ప్రయోజనాలపై శనివారం అవగాహన కల్పించి చైతన్యపరిచారు. క్షేత్రస్థాయి లో సిబ్బందితో కలిసి గిరిజన రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లోవోల్టేజీని అరికట్టేందుకు మోటార్ పంపులకు హెచ్చతగ్గులు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు కెపాసిటర్లు ఎంతగానో దోహదంచేస్తాయన్నారు.మోటారు పంపుసెట్‌లు కాలిపోకుండా పూర్తి స్థాయిలో పంటలకు నీరు కూడా సరాఫరా అవుతుందని అన్నారు.సుమారు 20మంది రైతులు కెపాసిటర్స్ తెచ్చుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కెపాసిటర్స్ పెట్టిన తర్వాత పంపుసెట్‌ల ద్వారా వచ్చే నీటి సరఫరాను చూసి రైతులు ఆనందంగా విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు.ఈ అవగాహన కార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్ కేలోత్ శంకర్, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్,జెఎల్‌ఎం బండారు.నాగేశ్వరరావు, రైతులు శ్రీను, బాబు, నాగేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఆలయ నిర్మాణానికి రూ.12లక్షల విరాళం



**కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సీతారామాంజనేయ ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న వరసిద్ది వినాయక ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన బెజవాడ రాజ్యలక్ష్మి కుమారుడు బెజవాడ భూపాల్ స్వాతి దంపతులు రూ.12లక్షల విరాళం అందజేశారు. దీంతో శనివారం వరసిద్ది వినాయక, జ్ఞానసర స్వతీదేవి ఆలయ నిర్మాణానికి వేదపండితులు గణపతి బొట్ల మధుసూదన్ శర్మ, మల్లాది ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, గ్రామపెద్దలు యలమద్ది అప్పారావు, యలమద్ది బుచ్చి రాములు, ధనియాకుల హన్మంతరావు, మాధవ రావు, కొమ్మినేని శ్రీనివాసరావు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, భద్రయ్య, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్,బానోత్ నర్సింహానాయక్, దండగల దేవేందర్, జక్కంపూడి ఉపేందర్, పసుమర్తి సత్యనారాయణ, సిరికొండ వెంకటేశ్వ ర్లు, శీలం పుల్లయ్య, పాటి వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు. బెజవాడ ప్రసాద్,రాజ్యలక్ష్మీ దంపతుల చిన్న కుమారుడు లెనిన్ జ్ఞాపకార్థం అతని సోదరుడు భూపాల్ స్వాతి దంపతులు విరాళం అందజేశారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి దిక్సూచి



**కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీల భాయి,జిల్లా మహిళా అధ్యక్షురాలు బాదావత్ అనితబాయి అన్నారు.అంబేద్కర్ ఆలోచనా విధానం దేశానికి దిక్సూచి అన్నారు.ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం ఊట్కూర్,కామేపల్లిలో శనివారం భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ న్యాయకోవిధుడు, రాజనీతిజ్ఞుడు, ఆర్ధికవేత్త, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రదారి,అంటరానితనం, వివక్షపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు భారతరత్న అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి తన నిర్మాణంలో గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందుబాటులోకి తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు.రాజ్యాంగం లేని భారత దేశాన్ని ఊహించుకోలేం అని, దేశ భవిష్యత్, ప్రజల కోసం అంబేద్కర్ సారథ్యంలో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగంతోనే అందరికి ప్రతి ఫలాలు లభిస్తున్నాయన్నారు.బిఆర్ అంబేద్కర్ తీసుకువచ్చిన రాజ్యాంగాన్ని ఆలోచనా విధానాలను అనుసరించడం మంచిదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర మాన్‌సింగ్‌నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు విజయబాయి, మండల అధ్యక్షుడు అజ్మీర రమేష్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి మూడు రమేష్‌నాయక్,మండల జనరల్ సెక్రటరీ గుగులోత్ ప్రసాద్ నాయక్, మండల కార్యదర్శి రమేష్‌నాయక్, సంఘ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి పూజల్లో పాల్గొన్న మాజీ ఎం.పి. పొంగులేటి



**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 26** మండల పరిదిలోని మల్లవరంలో జరిగిన అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో మాజీ ఎం.పి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఇక్కడ 83 మంది స్వాములతో ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా ఆయన అయ్యప్పల యాత్ర శుభప్రదంగా జరగాలని కోరుకున్నారు. స్వాముల శబరిమలై యాత్ర దారి ఖర్చుల కోసం రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి అయ్యప్పస్వాములు పాల్గొని మహాఅన్నదానంలో పాలుపంచు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెరాస నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, గోపిశెటి ట వెంకటేశ్వర్లు, మల్లవరం ఉప సర ్పంచ్ నరసింహారావు, బ్రహ్మారెడ్డి, మల్లారం గురుస్వామి దొనకొండ కృష్ణయ్య, కటికి కృష్ణయ్య, దాసరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ముచ్చర్లలో సమష్టిగా ప్రతిజ్ఞ



**కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవంను శనివారం ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆరోగ్య ఉపకేంద్రంలో బోధ వ్యాధి బాధితులకు కార్డులను అందజేశారు.ముచ్చర్ల, జాస్తిపల్లి హైస్కూల్ లో కొత్త ఓటర్ల నమోదు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ బి.రవికుమారి, ఏఎన్‌ఎం చంద్రిక, అంగన్‌వాడి టీచర్లు ఆదిలక్ష్మీ, జానకి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎం.పి. రవిచంద్ర

**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 26**



రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన బాలపుపేట వాసి గజ్జె శ్రీనివాస్‌ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. తల్లాడ మండలం బాలపుపేటకు చెందిన శ్రీనివాస్ ద్విచక్ర వాహనంపై వెళుతూ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు రవిచంద్ర శనివారం సాయంత్రం బాలపుపేటలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ఆయన వెంట వీరమోహన్‌రెడ్డి, వెంకట్‌లాల్, దేవేందర్,జివిఆర్ ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు చెరకు పంట దగ్ధం



**నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:** చెన్నారం గ్రామంకు చెందిన గణేశ్వరం రామారావు అనే రైతుకు చెందిన ఏడు ఎకరాల చెరకు పంట శనివారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. దాదాపు రూ.2లక్షల వరకు నష్టం జరిగిందని భాదిత రైతు రామారావు ఆవేదన చెందుతున్నారు.

## పాత కక్షల నేపథ్యంలో దాడి

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :** పాత కక్షల నేపథ్యంలో పొలం వద్ద పని చేసుకుంటున్న నలుగురు వ్యక్తులపై ప్రత్యర్థులు దాడి చేసిన సంఘటన ఖమ్మం రూరల్ మండలం, నరసింహపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు కథనం మేరకు నరసింహపురం గ్రామంకు చెందిన మిరియాల నవీన్, మిరియాల పిచ్చయ్య, మిరియాల వంశీ, మిరియాల వెంకటేశ్వర్లు అదే గ్రామానికి చెందిన పిల్లికండ్ల లింగయ్య, పిల్లికండ్ల ఉపేందర్‌కుపాత గొడవలు ఉన్నాయి.

శనివారం వారు పొలం వద్ద పని చేసుకుంటుండగా పిల్లికండ్ల ఉపేందర్, పిల్లికండ్ల లింగయ్యలు దొంగచాటుగా వచ్చి గొడ్డళ్లు, కర్రలు, పారలతో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## గుండె పోటుతో ఎంపిటిసి సంధాని మృతి



**గుండాల, నవంబరు 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుండాల ఎంపిటిసి యస్‌కె సంధాని శనివారం గుండె పోటుతో మృతి చెందారు. గుండాల నుండి కొత్తగూడెం తన మిత్రుని కారులో వెళుతున్న క్రమంలో సులానగర్ సమీపంలో ఛాతిలో నొప్పిగా ఉందని సహచరులకు తెలుపడంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరిశీలించి పల్స్‌రేట్ పడిపోతుందని తెలపడంతో కొత్తగూడెం తరలించారు. కొత్తగూడెం వైద్యశాలలో వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు దీంతో ఆకుటుంబంలో విశాధఛాయలు అలుముకున్నాయి. టిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్‌ఏ రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎంఎల్‌సి తాతా మధు సంధాని భౌతికకాయానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెదేపా, కాంగ్రేస్ సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ, సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా పార్టీల కులసంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియ జేసారు.

## సంధాని మృతికి యలమద్ది సంతాపం

**కామేపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:** గుండాల మండలానికి చెందిన ఎంపీటీసీ ఎస్‌కె సంధాని మృతి పట్ల కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు యలమద్ది నర్సింహారావు (యాదగిరి) శనివారం సంతాపంను వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు నరసింహారావు పేర్కొన్నారు.




# అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందుగల రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నడుమ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి ఘటించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం భారత దేశానికి సర్వోత్కృష్ట చట్టం,భారత రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రతి సంవత్సరం ఆ రోజును గణతంత్ర దినంగా జరుపుకుంటారు. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన



ఎలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని, శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఎలా ఉండాలో కూడా నిర్దేశిస్తోంది అని ఆయన రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తు పేద, మధ్యతరగతి ప్రజలకు ఇంత ఉపయోగకరమైన రాజ్యాంగాన్ని ఇప్పుడున్న ఈ ప్రభుత్వాలు కూడా పూర్తిస్థాయిలో ఆములు పరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతరేల రవికుమార్, మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్‌రెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కంభంపాటి సురేష్, చెంచు సుబ్బారావు, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు, సర్పంచ్ సోడే చలపతి, సరేళ్ళ వెంకటేష్, రాగం సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతరేళ్ళ సుధీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎడారి ప్రదీప్, మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి, పందాల సరిత, వసీమ, హసీమ, ఎస్సీ కుల సంఘాల నాయకులు అల్లాడి పాల్‌రాజ్, అలవాల రాజా, తోకల దుర్గాప్రసాద్, కోటా రవికుమాం పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**చర్ల, ప్రభాతవార్త ::**



చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా రాజ్యాంగ దినోత్సవాన్ని వేడుకలను నిర్వహించారు. ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ అధ్యక్షతన వహించి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న ఆమోదించారని, 2015లో అంబేద్కర్ 125 జయంతి సందర్భంగా ప్రతి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించిందని అన్నారు. అదేవిధంగా నవంబర్ 26ను నేషనల్ లాడేగా పిల్తూరని తెలియజేశారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక బాధ్యతలు, రాజ్యాంగంలో జీవించే హక్కు, చట్టం అందరికి సమాన రక్షణ కల్పించే హక్కు, స్వేచ్ఛ, దోపిడికి వ్యతిరేకంగా రక్షణ ఇష్టమొచ్చిన మతాన్ని అనుసరించే హక్కు, అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణ, ఆ హక్కులను పొందడానికి అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్ళే ప్రత్యేక హక్కు కల్పించబడ్డాయని అన్నారు. రాజ్యాంగ ప్రధాన ఉద్దేశ్యం దేశంలో నివసించే అన్ని మతాల ప్రజల మధ్య ఐక్యత, సమానత్వం ఉండాలని, వివక్ష లేకుండా ప్రజలందరూ, హక్కులు, పొందేలా రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఏ.వెంకటేశ్వరరావు, శెట్టి ప్రసాద్, అమృతరావు, బెస్సీ, కొండలరావు, గంగరాజు, సాంబశివరావు, బాబు, సమ్మయ్య, పి.లక్ష్మన్, ఎస్ లక్ష్మణ్, సంజీవరెడ్డి, ప్రభాకర్, రమేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**-బీఎస్పీ ఆధ్వర్యంలో**

చర్ల మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బహుజన సమాజ్ పార్టీ మండల కో.కన్వీనర్ కేపా గణేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ విస్సంపల్లి నర్సింహారావు మాట్లాడుతూ . మాట్లాడుతూ .. రాష్ట్రంలో పలకులు రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా చూపిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గొప్పలు చెప్పుకోవడం కనిపిస్తుందని తప్ప బహుజనుల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు బ్రతుకులు నేటికి దుర్భరంగా మారాయని అన్నారు. అందుకు బీఎస్పీ మేలు కొరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అందరూ కలిసి రాబోయే 2023 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి శనివారం స్థానిక సర్పంచ్ భూక్య శ్రావణి, ఉప సర్పంచ్ రూన్సీ లక్ష్మీ, ఐటిసిహెచ్ఆర్ మేనేజర్ శ్యామ్‌కిరణ్‌లు శంకుస్థాపన భూమి పూజ నిర్వహించారు. ఐటీసీ అనుబంధ సంస్థ ఎమ్మెస్‌కే ద్వారా భవన నిర్మాణానికి 90 శాతం నిధులు, 10 శాతం గ్రామ పంచాయతీ ద్వారా సుమారు రూ.11.30 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణాన్ని నిర్మించనున్నారు. ఐటిసి అధికారులు, స్థానిక వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఎడమకంటి సుధాకర్‌రెడ్డి, స్థానిక నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-ట్రాఫిక్ ఎస్సై పి.ఎన్.రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ కొత్తగూడెం రుద్రంపూర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రన్నింగ్, అథ్లెటిక్ విభాగాలలో కాంపిటేషన్ నిర్వహించారు. ఈ పోటీలో భద్రాచలం బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎస్కె అమీన్ 14వ షాట్‌పుట్ విభాగంలో గోల్డ్‌మెడల్, 600మీటర్ల రన్నింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. అదేవిధంగా ఏ.పద్మ అండర్ 12 విభాగంలో 600 మీటర్ల రన్నింగ్‌లో సెకండ్ ప్లేస్ సాధించడం జరిగింది. అండర్ 10లో బి.వృద్ధిక లాంగ్‌జంప్‌లో రెండవస్థానం, బి.వెంకటేశ్వర్లు షాట్‌పుట్‌లో మూడవ స్థానంలో మెడల్స్ సాధించారు. వీరందరూ డిశంబర్ 5,6 తారీఖులలో హైద్రాబాద్ గచ్చిబౌలిలో జరిగేటువంటి రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. దీంతో వీరందరికి స్థానిక ట్రాఫిక్ ఎస్సై పురంశెట్టి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పిల్లలు చదువుతో పాటు ఆటలో కూడా రాణించాలని, నేషనల్ ఇంటర్ నేషనల్స్‌లో కూడా ఆడి రాష్ట్రానికి, భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కోచ్ జే.గిరిప్రసాద్, ఎస్.కే.మస్తాన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మీ ఓటు, మీ బాధ్యత తహసీల్దార్ భగవాన్‌రెడ్డి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో బూత్ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంప్‌నీ శనివారం తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటుని పరిశీలించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, మీ ఓటు, మీ బాధ్యత అని గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, బీఆర్ఎస్ పార్టీ మండల సలహాదారులు తోకల సతీష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రమణ్యం, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు మందా ప్రసాద్, మనం ఫౌండేషన్ అధ్యక్షులు కుమ్మరిపల్లి నాగరాజు, పాలకమండలి సభ్యులు సోకథ్ అలి, హిమంత్, ధర్మయ్య, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మికులను దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు

**-అటవి సంరక్షణ నియమాలు రద్దు చేయాలి**

**-వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్, మాజీ ఎం.పీ మిడియం బాబురావు**

**-దుమ్ముగూడెంలో ప్రారంభమైన వ్యకాస జిల్లా మహాసభలు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల కష్టాన్ని దోపిడి చేస్తున్నాయని, వారి సమస్యలు పరిష్కరించకపోతే పార్లమెంట్‌ను ముట్టడిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి డి.వెంకట్, మాజీ ఎంపీ మిడియం బాబురావులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం



జిల్లా మూడవ మహాసభలను దుమ్ముగూడెం గ్రామంలో శనివారం వారు ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ .. ధరల పెరుగుదలతో పేదల నడిని ప్రభుత్వాలు విరుస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియమాలు రద్దు చేసి పోడు సాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం గ్రామంలో రెండు రోజుల పాటు వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల్లో కార్మికులు, కర్షకుల పక్షాన పలు తీర్మానాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వాల దోపిడీని సహించేది లేదని, రానున్న రోజుల్లో కార్మికుల పక్షాన నిలబడి సీపీయం పార్టీ పోరాటాలు చేస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు యలమంచి రవికుమార్, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య, కొక్కెరపాటి పుల్లయ్య, కే.బ్రహ్మాచారి, గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, ఎం.బీ.నర్సారెడ్డి, సరియం రాజమ్మ, పీఏజీఎస్ జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు యలమంచి వంశీకృష్ణ, రేపాకుల శ్రీనివాసరావు, బి.రమేష్, సీఐటీయూ జిల్లా నాయకురాలు జే.పద్మ, చిరంజీవి నాయుడు, బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, సర్పంచ్ మడి రాజేష్, యలమంచి శ్రీనుబాబు, ఎస్కే మహ్మద్ హుస్సేన్, బైరెడ్డి సతీష్, బర్రి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగును విరివిగా విస్తరింపజేయాలి

## జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖాధికారి అనసూయ

*బోనకల్, నవంబర్ 26, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రైతు వేదిక ముస్టికఉంట్ల నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ఆయిల్ ఫామ్ సాగు విస్తరణలో భాగంగా సంయుక్త సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అదికారి అనసూయ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతి ఏఈవో క్లస్టర్‌కు 100ఎకరాలు ఆయిల్ పామ్ టార్గెట్ ఇచ్చారు. ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో రైతులకు ఆయిల్ పామ్ సాగు ప్రాముఖ్యత పొందే ప్రయోజనాలు గురించి వివరించాలని దిశా నిర్దేశం చేశారు. ఆయిల్ పామ్ వేసిన మొదటి సంవత్సరం నుంచి 3సంవత్సరాల వరకు అంతర పంట వేసుకోవచ్చు. నాలుగో సంవత్సర నుంచి 30సంవత్సరాల వరకు ఆయిల్ పామ్ పంట



దిగుబడి వస్తుంది. మొదటి 3సంవత్సరాల వరకు అన్ని రకాల కూరగాయాలు, పెసర, మినుములు అంతర పంటగా వేసుకోవచ్చు. ఎకరాకు దిగుబడి 10-12టన్నుల గెలలు వస్తాయి. ప్రస్తుతం ఆయిల్ ఫామ్ గెలల ధర టన్నుకు రూ. 23467లు ఉంది. ఒక ఎకరానికి సుమారు లక్ష నుండి 1.20లక్షలు నికర ఆదాయం పొందవచ్చు. ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతులకు అందించే రాయితీలు, రూ. 193లు ఒక యొక్క ఖరీదు, కానీ రైతు చెల్లించవల్సింది. మొక్కకి రూ. 20లు మాత్రమే మిగిలింది. రాయితీగా ఇస్తుంది. ఎకరా సాగుకి 57మొక్కలు ఇవ్వబడును. మొదటి సంవత్సరం నుంచి నాలుగు సంవత్సరాల వరకు సంవత్సరానికి రూ. 4200లు చొప్పున తోట నిర్వహణ ఖర్చుగా ఇవ్వబడును. బిదు సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం. బీసీ రైతులకు 90శాతం, ఇతరులు (ఓసీ) రైతులకు 80శాతం రాయితీ ఇవ్వబడునని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేపట్టదలచిన రైతుల నుంచి ధరఖాస్తు ఫారం పట్టాదారు పాసు బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాసు బుక్స్ జిరాక్స్‌లను తీసుకొని ఇవ్వగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ఉద్యానవన అధికారి ఆకుల వేణ/, బోనకల్, మధిర, ఎర్రుపాలెం, చింతకాని, ముదిగొండ వ్యవసాయ అధికారులు అబ్బూర శరత్‌బాబు, డీఎన్‌కె శ్రీనివాసరావు, కొండూరి విజయభాస్కర్ రెడ్డి, పల్లెల నాగయ్య, మందుల రాధ, మందుల రాధ, నియోజకవర్గ స్థాయి వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

# మార్కులు తక్కువ వస్తే నిందించకండి

*బోనకల్, నవంబర్ 26, ప్రభాతవార్త :*

మార్కులతో సంబంధం లేకుండా తల్లిదండ్రులు పిల్లలను ప్రేమించాలని శీలం గౌతమి కోరారు. ఇంటర్ బైపీసీలో ఖమ్మం జిల్లాలో మొదటిస్థానం తెలంగాణలో 3వ స్థానం పొందిన శీలం గౌతమికి బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లె ప్రపంచం పౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా గౌతమి మాట్లాడుతూ....ఆడ, మగ తేడా లేకుండా, మార్కులతో సంబందం లేకుండా తల్లిదండ్రులు పిల్లలను ప్రేమించాలని,. చదువుకోవడం అనేది ఇష్టంగా ఉండేలా ఇంటి వాతావరణం ఉంటే ఆ



విద్యార్థి మరింత పట్టులతో కృషి చేస్తాడని తెలిపారు. సభకు మాజీ సర్పంచి బూసి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సభలో కోశాధికారి కొండేటి అప్పారావు మాట్లాడుతూ.... శీలం గౌతమి మంచి ర్యాంకులు సాధించి చొప్పకట్లపాలెం గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిందన్నారు. భవిష్యత్తులో గౌతమి మరిన్ని విజయాలు సాధించి ఎంతో మందికి స్ఫూర్తినివ్వాలని కోరారు. ఈ సందర్భంగా గౌతమికి పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10వేలు నగదును బహుకరించారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, సభ్యులు బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చా మధుసూదన్‌రావు, మార్కపుడి బ్రహ్మం, పల్లా అరవింద్, వివిధ రాజకీయ పార్టీల నాయకలు తన్నీరు పుల్లారావు, చలమల హరికిషన్‌రావు, బోయినపల్లి పున్నయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, చలమల అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా సమయంలో కళాకారుల సేవలు అభినందనీయం

*సత్తుపల్లి,నవంబర్ 26, ప్రభాతవార్త:*

కరోన మహమ్మారి సమయంలో కళాకారులు ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని జిల్లా టీఆర్ఎస్ నాయకులు డా.. మట్టా దయానంద్ అన్నారు. సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో తెలంగాణ డ్యాన్సర్స్ అసోసియేషన్స్ వారి డాన్స్ ధమాకా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. మట్టా దయానంద్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన డ్యాన్స్ ప్రోగ్రాం సత్తుపల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. క ళాకారుల సేవలు ఈ సమాజానికి అవసరం అని, భవిష్యత్‌లో వారికి తాను వెన్నంటే ఉండి సహాయ, సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా డా. మట్టా కళాకారులకు హామీ




ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కళాకారులు చేసిన కృషి వెలకట్టలేదని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, మల్లిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, జబర్దస్త్ ఆర్టిస్ట్ హరిత, రాష్ట్ర నలుమూలల నుంచి పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# వైరాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

*వైరా,నవంబర్26,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1 నుండి 5 వార్డుల్లో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో టియుఎఫ్ఐడిసి నిధులు నుండి రూ.20కోట్లతో మున్సిపాలిటీలో 95% రోడ్లను సిసి రోడ్లు నిర్మించారు. వార్డుకు రూ.3.75లక్షలతో సిసి రోడ్లు వేసి వార్డు పరిధిలోని కౌన్సిలర్ల అధ్యక్షతన శిలాఫలకాలు ఆవిష్కరించారు. సూతకాని జైపాల్, వార్డు 4వ వార్డు నందు కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. సూతకాని జైపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైరా నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వైరా మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తర్వాత ఆ యొక్క మున్సిపాలిటీని అభివృద్ధి దిశలో తీసుకుపోయి దానిలో నేను భాగం అయినందుకు అందుకు నాకు సహకరించినటువంటి ముఖ్యంగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్‌కి, చైర్మన్ సూతకాని జైపాల్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా మరొక రూ.30కోట్లు తీసుకొని వచ్చి ఈ వైరా మున్సిపాలిటీతో వైరా నియోజకవర్గం మొత్తాన్ని కూడా అభివృద్ధి దశలో నిలపడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన అనేక సంక్షేమ పధకాలు ప్రజలకు అందేవిధంగా చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, ఆయా వార్డు కౌన్సిలర్ డేడికుమారి, బత్తుల గీత, ఏదునూరి పద్మజ, మాదినేని సునీత, వనమా విశ్వేశ్వరరావు, ధనేకుల వేణు, తడికమళ్ళ నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, రాష్ట్ర మిషన్ భగీరథ అధ్యక్షులు మద్దెల రవి, కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, అప్పం సురేష్, చాపల సొసైటీ అధ్యక్షులు షేక్ రహీం, వైరా పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్, కోదండరామ దేవాలయం చైర్మన్ పోలా శ్రీనివాసరావు, వైరా రూరల్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు మచ్చా బుజ్జి, పసుపులేటి మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, ప్లానింగ్ ఆఫీసర్ భాస్కర్, మున్సిపాల్ కమీషనర్ అనిత, డిఈ రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ప్రకృతిని, మానవ సంబంధాలను కాపాడడమే దైవత్వం



*బోనకల్, నవంబర్ 26, ప్రభాతవార్త :*

ప్రకృతిని కాపాడుతూ.... మానవ సంబంధాలను మెరుగు పరచడమే దైవత్వమని పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి చలమల సత్యనారాయణ 22వ వర్ధంతి సభ జరిగింది. సభకు మాజీ సర్పంచి బూసి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పల్లె ప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజం దైవత్వం అనే అంశంపై సమినార్ నిర్వహించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ.... మనిషి ఆలోచనలు, చర్యలలోనే దైవత్వం, రాక్షసత్వం ఉన్నాయి. తప్ప దేవుడు చేసేదేమీ లేదన్నారు. మనిషి మనుగడ సహజంగా నడవాలంటే ప్రకృతి జీవన విధానమే ఏకైక మార్గమన్నారు. ప్రకృతి వనరులను నాశనం చేసే పెట్టుబడి దారీ ఉత్పత్తి విధానంను మానవత్వం ఉన్న మనుషులంతా సమైక్యంగా ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీపీఎం నాయకులు చలమల హరికిషన్‌రావు, టీఆర్ఎస్ నాయకులు తన్నీరుపుల్లారావు, మాజీ ఉప సర్పంచి బోయినపల్లి పున్నయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, చలమల అజయ్‌కుమార్, పల్లె ప్రపంచం ఫౌండేషన్ సభ్యులు బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చా మధుసూదన్‌రావు, మార్కపుడి బ్రహ్మం, పల్లా అరవింద్, పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన ఏసీపీ

*సత్తుపల్లి,నవంబర్ 26, ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ దినోత్సవ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు శనివారం సత్తుపల్లిలో ఘనంగా జరిగాయి. భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కల్లూరు ఏసీపీ ఎన్. వెంకటేష్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల పరిధిలోని బి. గంగారంలోగల గిరిజన బెటాలియన్‌లో కమాడెంట్ సయ్యద్ జెమీల్ పాషా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బారత రాజ్యాంగ మసాయిదా కమిటీ సభ్యులైన మాధవరావు, గోపాలస్వామి, అయ్యంగర్, కృష్ణమాచారి, మహ్మద్ సాధుల్లా, అంబేద్కర్, అల్లాడి కృష్ణ స్వామి అయ్యర్ వంటి మేధావులు రచించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ ఈ రోజు భారత ప్రభుత్వం ఆమోదించిన రోజు అని కమాండెంట్ అన్నారు. ఈ కార్యమ్రంలో అసిస్టెంట్ కమాండెంట్ అంజయ్య, సిబ్బంది ఉదయ్ భాస్కర్, న ర్సింహ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.








## సైన్స్‌ఫెయిర్‌లో త్రివేణి విద్యార్థి ప్రతిభ

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



ఇల్లెందు వేదికగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శన డిస్ట్రిక్ట్ లెవల్ సైన్స్ మేథమెటిక్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిబిషన్ 2022లో ఆర్గానిక్ ఫార్మింగ్ టెక్నిక్స్ అనే అంశంలో కొత్తగూడెం త్రివేణి విద్యార్థిని శ్రేయస్సి తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినికి డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, జగదీష్, డీఈవో సోమశేఖరశర్మ, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్‌వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో 100 డేస్ ప్రోగ్రాం

*పాల్వంచ, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుళు వంద రోజులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విద్యాసంవత్సరానికి వంద రోజుల్లో విద్యార్థులు నేర్చుకున్న విషయాలను వారు సాధించిన విజయాలను, చదువులో వారు రాణిస్తున్న తీరును గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఇస్మాయిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శిరీష, కో ఆర్డినేటర్ జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన అహ్మద్

*పాల్వంచ, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్‌ను నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయమూర్తిని కలిసి సన్మానించారు. శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

*సుజాతనగర్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

మండలంలోని పాత అంజనాపురం, కొత్త అంజనాపురం, రూప్లాతండా, మేడేపల్లిలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పలు కుటుంబాలను కలిసి పరామర్శించారు. డీసీసీబీ డైరెక్టర్ తాళ్లూరి, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఊకంటి గోపాలరావు, లింగం పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ అనీత, ఎండీ రజాక్, సోమిరెడ్డి, సర్పంచ్‌లు హిరాని, తాండ్ర నాగబాబు, శ్రీనివాసరెడ్డి, దేవరగట్ల ప్రసాద్, ఎంఎన్ రెడ్డి, పొంగులేటి యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మాతాశిశు కేంద్రంలో టిఫా స్కానింగ్ యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ కృషితో వైద్య రంగంలో పేదల ఆరోగ్యం కోసం ఎన్నో సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. రామవరం మాతాశివు సంక్షేమ ప్రభుత్వ ఆస్పత్రిలో టిఫా స్కానింఘన మిషన్‌ను ఆయన ప్రారంభించారు., వర్చువల్ విధానంలో ఆరోగ్యశాఖా మంత్రి హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యేతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆస్పత్రి సూపరింటెండెంట్ కుమారస్వామి, ఆర్‌ఎంవో నాగేశ్వరరావు, డాక్టర్ సరళ, వైద్యులు సుకృత, రేడియాలజీ విజయలక్ష్మి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు ఎన్నికలకు సిద్ధంకండి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



ఈ నెలాఖరులోగా బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటుతో పాటు ముందస్తు ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ అన్నారు. 2023 డిసెంబర్ నెలలో రాష్ట్రంలోజరగాల్సిన సార్వత్రిక ఎన్నికలు ముందస్తుగా జరిగే అవకాశాలు ఉన్నాయని, అవకాశం ఉనర్నందున జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు., స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష/లు ఈ నెలాఖరు వరకు పూర్తిస్థాయిలో బూత్‌కమిటీలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ బూత్ కమిటీలో అధ్యక్షుడితో పాటు పది మంది సభ్యులకు తగ్గకుండా ఉండేలా ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ప్రతీ 60 మంది ఓటర్లకు ఒక పన్నా ప్రముఖ్‌ను నియమించేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏనుగుల రాకేష్‌రెడ్డి, ఐకార్ సభ్యులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కుంజా సత్యవతి, జంపన సీతారామరాజు, యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్, భూక్యా సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే

*చుంచుపల్లి, నవంబర్ 26 - ప్రబాతవార్త:*



ప్రజా సమస్యలపై స్పందించేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. విద్యానగర్ కాలనీ శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన సీపీఐ చుంచుపల్లి మండల విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ, పట్టణ పేదలకు ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరవేసే బాధ్యతను కార్యకర్తలు స్వీకరించాలని సూచించారు. అనాదిగా కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ మండల ప్రజలు స్థానిక సంస్థళ ప్రజా ప్రతినిధులను అందిస్తున్నారని, అదే స్థాయిలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా ప్రతినిధులు మండల ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, గుత్తుల సత్యనారాయణ, దుర్గారాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, వీరస్వామి, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో భారత రాజ్యాంగ దినోత్సవం

*పాల్వంచ, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్వసాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించారనరి, ప్రపంచంలోని అనేక రాజ్యాంగాల్లో భారత రాజ్యాంగానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉందని, అనేక మతాలు, కులాలు, భిన్న జాతులు, కలిసిమెలిసి ఉండటా నికి భారత రాజ్యాంగం మూలమని సూచించారు. వైస్ ప్రిన్సిఆల్ అబ్రహాం, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, పూర్ణచందర్‌రావు, విజయ్‌కుమార్, కుక్కల కార్తీక్, పి.శ్రీనివాసరావు, రాంబాబు, పాల్గొన్నారు.

## సాయి ఎక్స్‌లెంట్ స్కూల్ ఆధ్వర్యంలో వన సమారాధన

*జూలూరుపాడు, నవంబర్ 26 - ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వన సమారాధన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వన సమారాధన కార్యక్రమం మండల కేంద్రంలో ఉన్న మామిడితోటలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్‌అండ్‌బీ నుంచి రమేష్, ఆయన సతీమణి కరుణలు పాల్గొన్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో సాయి ఎక్సలెంట్ స్కూల్ బోధించే విద్యను వినియోగించుకొని ప్రతీ విద్యార్థి కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణప్రసాద్, అనూష, అనీత, శాంతమ్మ, జమున, నబీన, సత్యవతి, ప్రసన్న, రమేష్, అరుణ, వాణి, సరిత, విజయ, సంధ్య, వెంకటప్పయ్య, నందిని, నాగమణి, డీజే నాగరాజు పాల్గొన్నారు.



## 30 నుంచి కోలిండియా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

### - డైరెక్టర్ చంద్రశేఖర్

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు సింగరేణి గడ్డపై కోలిండియా లెవల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ జరగనుందని సింగరేణి డైరెక్టర్ (పా) చంద్రశేఖర్ అన్నారు. పోటీలకు సంబంధించిన వివరాలను శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏరనఆపటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టోర్నమెంట్‌లో 11 టీములు పాల్గొననున్నాయని, సీఐఎల్, ఈసీఎల్, బీసీసీఎల్, సీసీఎల్, ఎంసీఎల్, డబ్ల్యూసీఎల్, ఎస్ఈసీఎల్, సీఎండపీడీఐఎల్, ఎన్ఈసీ, ఎన్సీఎల్, ఎస్‌సీసీఎల్ జట్టు పాల్గొంటారని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో జీఎంలు బసవయ్య, ఆనందరావులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**- ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బానోత్ మంగీలాల్**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 26 - ప్రభాతవార్త: జిల్లాలోని అనేక పాఠశాలల్లో మలిక వసతుల కొరత ఉందని, దీంతో బోధన ప్రక్రియపై చాలా ప్రభావం చూపుతోందని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బానోత్ మంగీలాల్, ప్రధాన కార్యదర్శి భట్టు చందర్ అన్నారు. విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో తొలిమెట్టుపై సమావేశం నిర్వహించారు. తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం కావాలంటే ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలని, స్నేహపూర్వకమైన వాతావరణం నెలకొల్పాలని, పరిశుభ్రత, ఎపారిశుధ్యత మొదలుకొని రికార్డులు, రిపోర్టులు, బోధన బోధనేతర సమస్యలతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఇబ్బందికర వాతావరణంలో పనిచేస్తున్నారని, క్షేత్రస్థాయి సమస్యలను పరిష్కరించకుండానే తొలిమెట్టు కార్యక్రమం ఎలా సాధ్యమవుతుందని, కాంప్లెక్స్ స్థాయినుంచి విద్యాశాఖ కార్యదర్శి వరకు పర్యవేక్షిస్తూనే టాస్క్‌ఫోర్స్‌ను నియమించడం చాలా విచారకరమని, విద్యావ్యవస్థ ఏమైనా నేరవ్యవస్థ ఏమైనా ఈ టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్, జ్యోతిరాణి, సుబ్బారావు, రమేష్, రాజోలు, వెంకట్, హరిసింగ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



చుంచుపల్లి, నవంబర్ 26 - ప్రభాతవార్త: మండల కేంద్రంలోని చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలు చేయడం, గౌరవించడం, పాటించ డంపై ఎంపీపీ బాదావత్ శాంతి అధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఏపీవో రఘుపతి, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## పలు సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బీఆర్ అంబేద్కర్ వాదులు, దళిత, గిరిజన సంఘాల నాయకులు నిర్వహించారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న టువంటి రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో పూల రవీందర్, తాండ్ర వెంకటేశ్వర్లు, ఆరా వరుణ్, దాసరి అశోక్, మోరె భాస్కర్, గుడివాడ రాము, గంగాధర్, ధర్మరాజు, కిరణ్, కూరపాటి రవీందర్, రాజేష్, పగిడిపల్లి శ్రీకాంత్, మురళి, చక్రి, ఈశ్వరయ్య, మూర్తి, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసగిరి గుట్ట దేవాలయానికి కాలినడకన వెళ్లి ప్రత్యేక పూజలు



పాల్వంచ, నవంబర్ 26 - ప్రభాతవార్త: పాల్వంచ ప్రాంతంలో పేరొందిన దేవాలయంగా కీర్తించబడుతున్న శ్రీనివాసగిరి గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పూజారి ఆరుట్ల ఫణిరాజు చార్యులు ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుంచే వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు చేశారు. కాలినడకన గుట్టపైకి వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల దంపతులను పట్టు వస్త్రాలతో సన్మానించారు. అనంతరం వనమా చిన్న వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు, కొత్వాల శ్రీనివాసరావు, విమలాదేవి, వనమా సత్య శ్రీనివాసరావు, వనమా సత్యనారాయణ అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు భద్రయ్య, కందుకూరి రాము, ఆరుట్ల లక్ష్మణ్, చనమోలు శ్రీనివాస్, ఏట్యూరు నరేష్, సుప్రజ, బండి నారాయణ, నున్న శ్రీనివాసరావు, బేతంశెట్టి విజయ్ పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహనీయుడు అంబేద్కర్



జూలూరుపాడు, నవంబర్ 26 - ప్రభాతవార్త: భారతదేశ సమగ్రతకు, ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం పరితపించిన మహనీయుడు భారతరత్న బీఆర్ అంబేద్కర్ అని జూలూరుపాడు ఎస్సై పోటు గణేష్ కొనియాడారు. 73వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆలోచన విధానం దేశ పౌరులకు దిశా నిర్దేశం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కనకపూడి దయానంద్, వేల్పుల నరసింహారావు, జర్నలిస్టు మోదుగు ప్రభాకర్, ఇడుపుల రాజు, కానిస్టేబుళ్లు రామకృష్ణ, చిన్న రామకృష్ణ, పోతురాజు శ్రీను, కాంప్యుఒగు నరసింహారావు, గోళ్లమందల ఖద్యు, రాము, తిరుపతిరావులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పనుల తనిఖీ సమావేశం

చుంచుపల్లి, నవంబర్ 26 - ప్రభాతవార్త: చుంచుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఆర్, పీడీఆర్పీ బృందాలు గత ఐదు రోజులుగా రికార్డుల సేకరణ కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో, ఎస్ఆర్పీ, డీఆర్పీ, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో కో ఆర్డినేట్ (సమన్వయ) సమావేశం జరిపించడం జరిగింది. ఈ సమావేశంలో ఫీల్డ్ విసిట్ రికార్డుల సమర్పణ, గ్రామస్థాయి తనిఖీలు, గ్రామసభల నిర్వహణ మొదలు అంశాలపై సంక్షిప్తంగా వివరిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. రేపటి నుంచి ఈ బృందాలు మొదటి విడతగా నాలుగు రోజుల పాటు చుంచుపల్లి తండా, పెనగడప, పెనుబల్లి, రాంపురం, అంబేద్కర్ నగర్, మూడవ ఇంక్లైన్, ప్రశాంతినగర్, ధన్‌బాద్, 4 ఇంక్లైన్ పంచాయతీలు రేపటి నుంచి నాలుగు రోజుల పాటు ఈ తనిఖీ బృందాలు సామాజిక తనిఖీ చేస్తాయని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు గ్రామ పంచాయతీలోని వేజ్ స్వీకర్స్ మొదలగు గ్రామసభలు సక్రమంగా నిర్వహిజంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, రఘుపతి, నాగరాజు, రాజు, అనీల్, ఆస్మా, ఫీల్డ్ అసిస్టెంట్‌లు కేస్లీ, ఆదినారాయణ, దేవదాసు, ఎస్ఆర్పీ టీం లీడర్ సురేంద్రబాబు, బీఆర్పీలు సురేష్, సుశీల, నాగరాజు, ఎం.పద్మ, మహేందర్, రాజ్‌కుమార్, మౌనిక, రమ్యకృష్ణ, రాజు పాల్గొన్నారు.




## రాజ్యాంగం మన దేశాన్ని ఐక్యం చేసింది

**- హెడ్డాఫీస్‌లో రాజ్యాంగ దినోత్సవం**



కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారు., ఇందులో భాగంగా సింగరేణి హెడ్డాఫీస్‌లో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. డైరెక్టర్ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ... రాజ్యాంగం మన దేశాన్ని ఐక్యం చేసిందని అన్నారు. రాజ్యాంగం ప్రాముఖ్యతనరు అందరూ గుర్తెరిగి ప్రవర్తించాలని అన్నారు. దేశ ప్రజలందరూ పౌరునిగా, ఉద్యోగిగా హక్కులతో పాటు విధులు, బాధ్యతలు నిర్వర్తించాలని, కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేసి సంస్థ ప్రగతికి తద్వారా దేశ ప్రగతికి తోడ్పాటును అందించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలోడీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్ పాల్గొని ఉద్యోగులతో రాజ్యాంగ పీఠిక చదివించారు. జీఎంలు బసవయ్య, ఆనందరావు, జీఎం సీపీపీ నర్సింహారావు, జీఎం విజిలెన్స్ పిచ్చయ్య శాస్త్రీ, జేబీ మోహన్, ఎంఆర్‌జీకే మూర్తి, కార్పొరేట్ జీఎంలు కుమార్‌రెడ్డి, రాంచందర్, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, డీజీఎం పర్సనల్‌లు కే.శ్రీనివాసరావు, మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

## జెడ్పీ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం



కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త: జెడ్పీ కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిం చారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారని, ఈ సభలో సభ్యులను పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకున్నారు. రాజ్యాంగం వల్లనే మన దేశం ఐక్యంగా ఉందని, ఎందరో మహనీయులు కష్టపడి శోధించి రాసిని రాజ్యాంగంతోనే ప్రస్తుతం పాలన జరుగుతోందని చెప్పారు. జెడ్పీ సీఈవో విద్యాలత, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి నాగలక్ష్మీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామచంద్ర కాలేజీలో రాజ్యాంగ దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 26 - ప్రభాతవార్త: మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జే.మాధవి మాట్లాడుతూ... సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావని, ఎందరో మహాత్ములు, గొప్ప వ్యక్తుల త్యాగ ఫలితాలతో స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన రెండేళ్ల తర్వాత దేశానికి ఒక రాజ్యాంగం సిద్ధమైందని, అంబేద్కర్ లాంటి ఎంతో మంది మేధావులు దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారని అన్నారు. అధ్యాపకులు శ్రీదేవి, డి.రమేష్, శ్రీనివాసరావు, ఉమ, శ్రీలత, సుస్మిత, అంజని, కృష్ణవేణి, రవిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త: మాలమహానాడు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. మాల మహానాడు సీనియర్ నాయకుడు గుడివాడ రామలక్ష్మణులు, మేదిని లక్ష్మీలు పాల్గొని బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్, అనసూయ, సత్తెమ్మ, సునీత, రాజేష్, వెంకటేశ్వర్లు, చిరంజీవి, దామర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న జాబితాను అందజేయాలి

**- తెలంగాణపై కేంద్రం తీవ్ర వివక్షత వహిస్తోంది**

**- దిశ కమిటీ సమావేశంలో ఎంపీలు నామా, కవిత, ఎమ్మెల్యేలు**

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:* కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్‌లో ఉన్న




పనుల జాబితా అందజేయాలని మహబూబాబాద్ ఎంపీ, దిశ కమిటీ చైర్మన్ మాలోత్ కవిత అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అనుదీప్ అధ్యక్షతన దిశ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. భద్రాచలం వద్ద గోదావరి వంతెన నిర్మాణ పనులు ఎప్పటి వరకు పూర్తి చేస్తారో చెప్పాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న సంవత్సరమే మాసం




వరకు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చే అవకాశం ఉందని, పెండింగ్ పనులను సత్వరం పూర్తి చేసేందుకు జాబితా అందజేయాలని అన్నారు. రైల్వేశాఖ అధికారులు సమావేశానికి ఎందుకు అసమగ్ర సమాచారంతో వచ్చారని, రైల్వేశాఖ మంత్రి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. అనంతరం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర వివక్షత వహిస్తుందని, కొవ్వూరు రైల్వేలైన్ ఏర్పాటు ఎంతో పోరాటం చేశామని, ప్రధానమంత్రికి, కేంద్ర మంత్రికి 125కు పైగా లేఖలు రాశానని, ఇదొక చరిత్ర అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 75 శాతం సింగరేణి నిధులతో సత్తుపల్లి రైల్వే మార్గం ఏర్పాటు చేశారని అన్నారు. సత్తుపల్లి నుంచి కొవ్వూరు రైల్వేలైన్ మార్గం ఏర్పాటు చేయకుండా వివక్షత చూపారని చెప్పారు. రాష్ట్రంపై జరుగుతున్న వివక్షత పట్ల రానున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ జిల్లాకు 117 కోట్ల రూపాయలు సీఎస్ఆర్ నిధులు చెల్లించాల్సి ఉందని, ఎప్పటి వరకు ఇస్తారో చెప్పాలన్నారు. ఎన్ని నిధులు ఇప్పటి వరకు కేటాయించారో చెప్పాలని కోరగా సమాధానం చెప్పకోవడంతో అసంపూర్తి సమాచారంతో ఎందుకు సమావేశానికి వచ్చారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూధన్, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, కలెక్టర్ అనుదీప్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ సీతాలక్ష్మి,



డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆళ్లపల్లి, అన్నపు ఒడ్డిలప్లి, చంద్రుగొండ, చర్ల, చుంచుపల్లి, దమ్మపేట, గుండాల పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ రామానుజవరం విద్యార్థి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*



రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు మణుగూరు మండలం రామానుజవరం జడ్పీఎస్ఎస్ విద్యార్థి దేశబోయిన సందీప్ ఎంపికయ్యారు. ఈ నెల 24 నుంచి 26 వరకు ఇల్లందులో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో రామానుజవరం జడ్పీఎస్ఎస్ విద్యార్థి దేశబోయిన సందీప్ ప్రదర్శించిన అరటి గుజ్జుతో కాగితం తయారీ నమూన రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరామశర్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా గైడ్‌గా వ్యవహరించి ఈసం అనితను, విద్యార్థి దేశబోయిన సందీప్‌ను మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, సర్పంచ్ సతీష్, స్కూల్ చైర్మన్ భాస్కర్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సైన్స్‌ఫెయిర్‌లో సూర్యప్రకాష్‌కు ప్రథమ బహుమతి

*చంద్రుగొండ, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అంశంలో విద్యార్థి సూర్యప్రకాష్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు. ఇల్లెందులో జరిగిన ఈ సైన్స్ ఫెయిర్‌లో తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థికి ప్రథమ స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని హెచ్ఎం ఉండేటి ఆనందకుమార్ చెప్పారు. డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో సత్తెనరపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



భద్రాచలం జియర్‌మఠంలో వికాసతరంగిణి ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జియర్‌స్వామి వారి ఆశ్రమం నుండి రాష్ట్ర అధ్యక్షురాలు అనితారెడ్డి, రాష్ట్ర బాధ్యులు బుస్సిమాస్టర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు ప్రస్తుతం వికాస తరంగిణి సంస్థ ద్వారా వైద్య శిబిరాలు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, పశువైద్య శిబిరాలు, ఇంకా వరద ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు, విద్యార్థులను ప్రోత్సహించుట, అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నాం కానీ ఇప్పుడు ప్రజ్ఞ, యువ వికాస్ ద్వారా యువతలో భక్తి సేవా పెంచడం, సంస్కారం నేర్పించడ, మహిళా ఆరోగ్య పరిరక్షణ, ఎటువంటి పరిస్థితుల్లోనూ ధైర్యం కోల్పోకుండా సమస్యలను ఎదుర్కోవడం తదితర అంశాల మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మతి కమలారాజశేఖర్ అధ్యక్షతన వహించారు. కార్యదర్శి రంగరెడ్డి, ట్రెసరార్ నాగేశ్వరరావు, బాధ్యులు తులసి దాస్, డాక్టర్ జయభారతి, మాధవరెడ్డి, రోజా, మని, పురుషోత్తం, 100 మందిపైగా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఆవరణలో 26 కేజీల భారీ కేక్ కట్ చేశారు. డైరెక్టర్ పా చంద్రశేకర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఆంతోటి నాగేశ్వరరావు, జీఎంలు ఆనందరావు, బసవయ్య, కుమార్‌రెడ్డి, దామోదర్‌రావు, రమేష్‌బాబు, కవితా నాయుడు, లైజన్ ఆఫీసర్లు మాలకొండయ్య, కలవల చంద్రశేఖర్, పొనగంటి అంకుష్, జిమ్మిడి మల్లేష్, బందెల విజేందర్, సాయికృష్ణ, శ్రీహరి, ఎనగందుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సుమన్‌లు పాల్గొన్నారు.

## గొత్తికోయలను గ్రామ బహిష్కరణకు తీర్మానం

*చంద్రుగొండ, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



మండలంలోని బెండాలపాడు పంచాయతీ నుంచి ఎర్రబోడులో నివసిస్తున్న గొత్తికోయలను ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు హత్యను ఖండిస్తూ బెండాలపాడు గ్రామ పంచాయతీ నుంచి గ్రామ బహిష్కరణ చేసేందుకు తీర్మానించారు. ఈ మేరకు శనివారం పంచాయతీలో జరిగిన గ్రామసభలు ప్రజలు ఏకగ్రీవ తీర్మానానికి వచ్చారు. గ్రామ బహిష్కరణ చేయడం వల్ల సొంత రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌కు పంపేందుకు, బెండాలపాడు పంచయతీ నుంచి తరలించేందుకు ఎర్రబోడులో నివసిస్తున్న గొత్తికోయలు అందరూ ప్రతినిత్యం గంజాయి, విప్పసార, సేవిస్తూ మారణాయుధాలు కలిగియుండి విచక్షణ కోల్పోయి ప్రాణాలు తీస్తున్నారని అన్నారు. పంచాయతీ ప్రజలకు ప్రాణహాని ఉందని, వారివల్ల పంచాయతీ ప్రజలు అందరూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయంతో బ్రతుకుతున్నారని, బెండాలపాడు పంచాయతీ నుంచి వారి సొంత రాష్ట్రం తరలించడానికి ఏకగ్రీవంగా గ్రామస్తులు అందరూ ఆమోదం తెలిపారు.

## ఆర్‌సీవోఏ క్లబ్‌లో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై సమావేశం

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్‌సీవోఏ క్లబ్‌లో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా రోల్, రెస్పాన్సిబులిటీ ఆఫ్ మానిటర్, ఇంప్లిమెంటర్‌పై అవగాహన కార్యక్రమాన్ని సేఫ్టీ జీఎం గురవయ్య నేతృత్వంలో ఏర్పాటు చేశారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని మాట్లాడుతూ... ప్రతీరోజు ఎస్‌వోపీ, సీవోపీను చదివి దానిని పని ప్రదేశాల్లో అనుసరిస్తూ ప్రమాదాలను అరికట్టడానికి ఉపయోగపడేలా చూసుకోవాల్సిన అవసరం ఉందని, అధికారి, ఉద్యోగి అనే తారతమ్యం లేకుండా పని ప్రదేశాల్లో సూచనలు, సలహాలు తీసుకుంటూ సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాల్సిందిగా మనందరి బాధ్యత అని అన్నారు. ఈకార్యక్రమంలో జీఎంలు వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎం శాలెంరాజు, కుమారస్వామి, కోటిరెడ్డి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల పవిత్రగ్రంథం భారత రాజ్యాంగం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*




భారతీయుల పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగమని బహుజనుల జేఏసీ నాయకుడు మోదుగు జోగారావు కొనియాడారు. జిల్లా కేంద్రంలో బహుజన సంఘాల నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన 71వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో శౌరి, మందా హనుమంతు, పాల్, లక్ష్మీ, మోరె భాస్కర్, రవీందర్, మొగిలి రామనాథం, ధర్మరాజు, నవతన్‌లు పాల్గొన్నారు.

# ఆధునాతన ఉషాహరి శ్రీశ్రీశ్రీ కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**మంత్రి పువ్వాడ, ఎంపీ నామా హాజరు**



*స్తంభాద్రి, నవంబర్ 26, (ప్రభాతవార్త) :* ఖమ్మం గుమ్మంలో అత్యంత ఆధునాతనంగా నిర్మించిన ఉషాహరి శ్రీశ్రీశ్రీ కన్వెన్షన్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. శనివారం మామిళ్ళగూడెం, రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపాన ఖమ్మం బైపాస్ రోడ్డునందు రైల్వే ఓవర్ బ్రిడ్జి మార్గంలో నూతనంగా స్థాపించిన శ్రీశ్రీశ్రీల గ్రూప్ వారు ఉషాహరి, ఎక్స్‌లెన్సీ హోటల్‌ను వారు లాంఛనంగా ప్రారంభించి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నగరంలో అత్యంత ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ హోటల్‌ను రుచి, శుచి, నాణ్యత ప్రమాణాలతో కూడిన ఆహారాన్ని అందించాలని కోరారు. తొలుత నామా నాగేశ్వరరావు 1500మంది కెపాసిటి కలిగిన సెంట్రల్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ గ్రూప్ సంస్థల చైర్మన్ ఈశ్వరప్రగడ హరిబాబు మాట్లాడుతూ.... ఏసీ తగిన పార్కింగ్ సౌకర్యంతో పాటు 20ఏసీ గెస్ట్ రూమ్‌లతో ఏర్పాటు చేశామని వివరించారు. తొలుత నగర మేయర్ పునుకొల్లు నీరజ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల సమైక్య అధ్యక్షులు వెన్నెంపల్లి జగన్‌మోహన్‌శర్మ, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు కమర్తపు మురళి, దొరెపల్లి శ్వేత, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా నాయకురాలు బేబి స్వర్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ శుభసందర్భంగా విచ్చేసిన అతిథులకు ఈశ్వరప్రగడ ఉషారాణి, హరిబాబు దంపతులు, సాయిశృతి, బార్గవ్ ప్రసాద్ దంపతులు, లక్ష్మీతేజస్విని, రంగనాథ్ దంపతులు తేనేటి విందును అందించారు.




# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపిక

*రఘునాథపాలెం, నవంబర్ 26, (ప్రభాతవార్త) :*



సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో మదువు రూప 100మీటర్ల రన్నింగ్ అండర్ 12 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. లాంగ్ జంప్‌లో కోవెల నందిని అండర్ 14 విభాగంలో 100మీటర్స్ రన్నింగ్, షార్ట్ పుట్‌లో రాష్ట్రస్థాయి పోటలకు ఎంపికైంది. వీరు డిసెంబర్ 5,6 తేదీలలో జరుగు హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి అనితాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు ముజాహిద్, గ్రామ సర్పంచ్ హరిప్రసాద్, వైస్ సర్పంచ్ పూర్ణచంద్రరావు, ఎంపీటీసీ బలుసుపాటి సుజాత, ఎస్ఎంసీ చైర్మన్ రమణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# అడవులను పరిరక్షించడమే శ్రీనివాస్‌రావుకు అర్పించే నివాళి



*ఖమ్మం, నవంబర్ 26, (ప్రభాతవార్త) :* ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించడమే నీతి నిజాయితీలతో పనిచేసిన ఫారెస్ట్ అధికారి చలమల శ్రీనివాసరావుకు అర్పించే నిజమైన నివాళి అని జిల్లా అటవీ శాఖ ఖమ్మం ఎఫ్ఆర్‌వో, ఆర్‌జేసీ కళాశాల పూర్వ విద్యార్థి రాధిక పేర్కొన్నారు. ఇటీవల మరణించిన అటవీ శాఖ అదికారి, ఖమ్మం ఆర్‌జేసీ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి శ్రీనివాసరావు సంతాప సభ శనివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎం శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఎఫ్ఆర్ఓ రాధిక , కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలు అతిథులుగా హాజరై ఆయన చిత్ర పటం వదనద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..... శ్రీనివాసరావు చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమన్నారు. తాను విధినిర్వహణలో ఉన్న సందర్భంలో ప్రతీ క్షణం అడవుల పరిరక్షణకు తపించేవారని, అధి ఆయన చిత్తశుద్ధిని తెలయజేస్తుందన్నారు. ఆయన కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని, అదే శ్రీనివాసరావుకు అర్పించే నివాళి అని పేర్కొన్నారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.... తమ కళాశాలలో విద్యను అభ్యసించిన శ్రీనివాసరావు మరణించడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. విధుల పట్ల నిబద్ధత కలిగిన ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల ఫారెస్ట్ రేంజర్ చక్రవర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ లింగయ్య, సైన్స్ ఇన్‌చార్జి ఉపేందర్‌లతో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన సదస్సు

**ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ కేవీ నారాయణ**

*రఘునాథపాలెం, నవంబర్ 26, (ప్రభాతవార్త) :* మండలంలో ఉనన్న బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ప్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఈచింగ్ ప్లాన్‌కి కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ కేవి నారాయణ్‌ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కమ్యూనికేషన్ స్కిల్స్ అనేవి వ్యక్తి పరంగా కాకుండా వృత్తిపరంగా కూడా అభివృద్ధిలో సహకరిస్తాయని, అంతే కాకుండా బోధనా పటిమను పెంచుతాయన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను చాలా సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించవచ్చునని అన్నారు. అనంతరం కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ కెవి నారాయణని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, అరుణ, అవంజిజ్యోతి, డీవీ చారి తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుక

*ఖమ్మం, నవంబర్ 26, (ప్రభాతవార్త) :* ఖమ్మం నగరంలోని వీడీయోస్ కాలనీలో ఉన్న సర్వజ్ఞ పాఠశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్దేశకులు ఎ ఆర్వీ నాగేంద్రకుమార్ శనివారం ప్రారంభించారు. రాజానయంగ పీఠకలోని అంశాలపై విద్యార్థులు ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వ్యక్తి స్వేచ్ఛను కాపాడేందుకు పౌరులు గౌరవ మర్యాదలతో జీవించేందుకు రాజ్యాంగ నిర్మాతలు ప్రజలకు, ప్రభుత్వాలకు అనేక హక్కులు, బాధ్యతలు రాజ్యాంగంలో పొందుపర్చారన్నారు. ఈ విషయాన్ని గుర్తించి అందరూ రాజ్యాంగానికి లోబడి జీవించాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు సైతం తమను తాము ఉన్నత వ్యక్తులుగా మలుచుకునేందుకు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు తమదైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలని సూచించారు. అనంతరం రాజ్యాంగంలోని హక్కులు, బాధ్యతలను తెలియజేస్తూ విద్యార్థినీ, విద్యార్థులు పాటలు పాడి నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రతిఘటించండి

**అల్లిక వెంకటేశ్వర్లు**

*ఖమ్మం, నవంబర్ 26, (ప్రభాతవార్త) :* భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని, రాబోయే రోజుల్లో భారత రాజ్యాంగం ప్రమాదవు టంచుల్లో ఉన్నది. డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద ఆలోచనలతో కూడినటువంటి కొత్త రాజ్యాంగాన్ని తీసుకురావాలనే కుట్రలను చేదిసూనత బహురజనులందరూ ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉందని బీఎస్పీ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు డా॥ అల్లిక వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరినపంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బారత రాజ్యాంగాన్ని బారత రాజ్యాంగమే పార్టీ మేనిఫెస్టోగా కలిగిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. బహుజన సమాజ్ పార్టీని గెలిపించి బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. బహుజన బ్రతుకులు మారాలంటే ఉచిత విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు పొందాలంటే అధి ప్రస్తుత రాజ్యాంగం తోటే సాధ్యమన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నూటికి నూరు శాతం అమలు చేయగలిగేటువంటి పార్టీ బహుజన సమాజ్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీసీ వీరస్వామి, జిల్లా అడ్వైజర్ మట్టి గురుమూర్తి, జిల్లా నాయకులు ఒగు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఫ్లవర్ డే

*ఖమ్మం (విద్యావిభాగం), నవంబర్ 26, (ప్రభాతవార్త) :* త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులకు శనివారం ఫ్లవర్‌డేను నిర్వహించామని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల పూల వేషధారణలో వచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... మానవ జీవితంలో పూల యొక్క ప్రాముఖ్యతను గురించి, వాటి యొక్క సృజన శీలత పెరగడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో మురళికృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, క్యాంపస్ ఇన్‌చార్జి చార్లెస్, అకడమిక్ ఇన్‌చార్జి ముస్తాఫా, ఐఐటీ అకాడమిక్ ఇన్‌చార్జి అశోక్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జి సందీప్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన ఆర్టీసీ డీఎం స్వామి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*
ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నూతనంగా డిపో మేనేజర్గా బాధ్యతలు చేపట్టిన టి.స్వామి ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మూర్తి, పీవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత డిపో మేనేజర్ టి.స్వామి డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మగాంధీ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించడం జరిగిందని, రాజ్యాంగం ప్రకారమే స్వేచ్ఛా, సమానత్వం అనే ప్రాథమిక హక్కులు ప్రజలందరికి సమాన స్థాయిలో అందించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, మూర్తి, జీఎస్ రావు, సుధాకర్, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత సర్వే ఉద్యోగులకు పదోన్నతి పరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేస్తున్న అంతర్గత సర్వే ఉద్యోగులకు పదోన్నతుల కొరకు శనివారం పైలెట్ కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు పరీక్షలు నిర్వహించారు. 30 మంది అభ్యర్థులకు గాను 11 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్కుమార్ పర్యవేక్షణలో పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి అభ్యర్థుల సీనియారిటీ, మెరిట్ అధారంగా ఎంపిక చేసి, ఫలితాలు నోటీసు బోర్డు ద్వారా తెలిపినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఏరియా సర్వే అధికారి శ్రీనివాస్, భాస్కర్, సీనియర్ పీవో సింగు శ్రీనివాస్, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డ్రిగీ కళాశాలలో లియోక్లబ్ ఏర్పాటు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించేందుకు మణుగూరు లయన్స్ క్లబ్ వారి సహకారంతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం లియో క్లబ్ ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు దండా రధాకృష్ణ, గోవిందరాజు, పిల్లారిశెట్టి హరిబాబు, రామానుజాచార్యులు, డాక్టర్ సమ్మయ్య, గాజుల రమేష్కుమార్, గంటా రమేష్, బి.తారాప్రసాద్, అధ్యాపకులు అనిల్కుమార్, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్బాబు, మహ్మద్ కరీం, రామతిరుపతి, భాస్కర్రావు, అశోక్, నాగిరెడ్డి, జబ్బార్, కారం శిరీష, సతీష్, స్రవంతి, సువర్ణ, నూతన లియోక్లబ్ సభ్యులు సాయి, ఎం.శ్యామ్, సోనుభూషన్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

*అశ్వాపురం,నవంబర్24,ప్రభాతవార్త.*



మండలంలోని అన్ని పోలింగ్బూత్లలో శనివారం, ఆదివారం నిర వ్యహిస్తున్న ఓటరు జాబితాలో కొత్త ఓటరు నమోదు ,మార్పులు, చేర్పులు,పేరు తొలగింపు ప్రకియను సద్విని యోగం చేసుకోవాలని తహశీల్దార్ వి సురేష్కుమార్ తెలిపారు. శనివారం మండలవ్యాప్తంగా బూత్ లెవల్ ఆఫీసర్లు చేపట్టిన కార్యక్రమంలో అనేకమంది నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నట్లు, మరణించిన వారిపేర్లు తొలగించినట్లు మల్లెలమడుగు పోలింగ్స్టేషన్ బూత్ లెవల్ ఆఫీసర్లు గద్దల నాగమణి, సాహితి,దీప్తి తెలిపారు.

## భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకం

### మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్కుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*




డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకం అని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్కుమార్ అన్నారు. ఆయన శనివారం ఏరియా జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశ పురోభివృద్ధికి పాటుపడటానికి దిక్సూచిలా మన రాజ్యాంగం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తొలుత దేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం కట్టుబడి ఉంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్వో వెంకటరమణ, డీజీఎం (పర్సనల్)సలగల రమేష్, డీజీఎం (ఐఈడీ)కె.వెంకట్రావ్, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం (క్వాలిటీ) వెంగళరావు, సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, అబ్దుల్ షబ్బీరుద్దిన్, రాంబాబు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును విజయవంతం చేయాలి

### మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*



ఈ నెల 26 నుంచి వచ్చే నెల 4 వరకు తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుం దని మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని పోలింగ్ బూత్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 4 వరకు ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ ఓటు హక్కు సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కొత్త ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడంతోపాటు ఓటరు జాబితా నుంచి పేరు తొలగించుట, చిరునామా సవరణ చేయుట వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## మహేష్బాబు ఫ్యాన్స్ ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:*
సినీ హిరో మహేష్బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో శనివారం నిరుపేద మహిళ వైద్య చికిత్సకు రూ.5,200 ఆర్థిక సహాయం అందజేశారు. మణుగూరుకు చెందిన షేక్ రెహానా వైద్య చికిత్సకు స్థానిక మహేష్బాబు ఫ్యాన్స్ ఆర్థక సహాయం అందిజేసి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డీ నాసర్పాషా, మహేష్బాబు ప్యాన్స్ కాంతరాజు, పి.ప్రదీప్, శైలం గోపి, సర్వేష్, షేక్ ఖాజా, ఉసికెల ప్రవీన్, సిద్దెల రవీందర్, సాత్విక్, వర్షిత్, పగిడిపెల్లి వెంకటేశ్, అక్కినపల్లి వినయ్, పవన్, సాయి, రవి, ఎస్వీ నాయుడు, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవం శనివారం ఘనంగా జరుపుకున్నారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందించాలని రూపొందించబడిన మన భారతరాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా శనివారం కరకగూడెంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో స్థానికి ఎంపీపీ రేగా కాళిక, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,పాత్రికేయులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్సుమాంజలి తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఉషాశారద, కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం,న్యాయ విద్యార్థి సుందర్, ఆర్ఐ షేక్ హుస్సేన్ తథితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బారత రాజ్యాంగదినోత్సవం

*అశ్వాపురం,నవంబర్24,ప్రభాతవార్త.*




భారత రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళితసంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు మచ్చా నర్సింహారావు ఆధ్వర్యంలో మల్లెలమడుగులోని అంబేద్కర్ విగ్రహానికి, మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గద్దల నాగేశ్వరరావు,మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇసంపల్లి కృష్ణ, పున్నారావు, రావులపల్లి నర్సింహారావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రావులపల్లి వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో అశ్వాపురంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదన్నారు. మల్లెలమడుగులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు ఎస్ఎంసీ చైర్మన్ పి రమాదేవి,కోఆప్షన్సభ్యులు కమటం వెంకన్న, ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్సాగర్ చేతులమీదుగా బహుమతులు అందజేశారు. బహుమతులను సోషల్ టీచర్లు,అంబేద్కర్ అవార్డు గ్రహీత తాళ్ళూరి దేవమణి సమకూర్చారు.

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్26:** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని మణుగూరు పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన శనివారం మండలంలోని సమితిసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యంకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొనుగోళ్లు ప్రారంభిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, కొనుగోలు కేంద్రం ద్వారా క్వింటాకు రూ.2,060 మద్దతు ధర కల్పిస్తూ రైతుకు స్వయంగా రైతు ఖాతాలోని డబ్బులు జమ చేస్తున్నారని ఆయన తెలిపారు. పీఏసీఎస్ సీఈవో జ్ఞానదాసు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటిన విద్యార్థులు

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలను నిర్వాహకులు ప్రకటించారు. సీనియర్స్ విభాగంలో అడ్వాన్స్ మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో జెడ్పీఎస్ఎస్ చంద్రుగొండకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి టి.సువర్ణప్రకాష్, ఇకో ఫ్రెండ్లీ మెటీరియల్ విభాగంలో జెపిఎస్ఎస్ పోకలగూడెంకు చెందిన బి.యశ్వంత్, హెల్త్ అండ్ క్లీన్‌నెస్ విభాగంలో సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం.మనస్విని, ట్రాన్స్‌పోర్ట్ అండ్ ఇన్నోవేషన్ విభాగంలో సెంట్ పాల్స్ లూథర్స్ పాఠశాల భద్రాచలం విద్యార్థి ఎం.కిషన్ ఆదర్స్, ఎన్విరాన్‌మెంటల్ కార్నర్స్ విభాగంలో



టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బూర్గంపాడు విద్యార్థి సీహెచ్ వర్ష, హిస్టారికల్ డెవలప్‌మెంట్ కరెంట్ విన్నోవేషన్ విభాగంలో పాల్వంచ త్రివేణి పాఠశాల విద్యార్థి ఇ.ప్రకాష్, మాథామెటిక్స్ ఫర్ హస్ విభాగంలో భద్రాచలం త్రివేణి పాఠశాల విద్యార్థి జీవీఆర్ అమృతవర్షిని లు గెలుపొందారు. జనియర్స్ విభాగంలో అడ్వాన్స్ మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో ఏజీహెచ్ఎస్ రేగుబల్లి విద్యార్థి కె.జాన్హవి, ఇకో ఫ్రెండ్లీ మెటీరియల్ విభాగంలో ఏజీహెచ్ఎస్ గొంపేడు విద్యార్థి కె.అశ్విని, హెల్త్ అండ్ క్లీన్‌నెస్ విభాగంలో ఏజీహెచ్ఎస్ కాచనపల్లి విద్యార్థి కె.వెన్నెల, ట్రాన్స్‌పోర్ట్ అండ్ ఇన్నోవేషన్ విభాగంలో ఏజీహెచ్ఎస్ పడమటి నర్సాపురం విద్యార్థి బి.శ్రీలక్ష్మి, ఎన్విరాన్‌మెంటల్ కార్నర్స్ విభాగంలో ఏజీహెచ్ఎస్ పాత ఇల్లెందు విద్యార్థి బి.కార్తీకా, హిస్టారికల్ డెవలప్‌మెంట్ కరెంట్ విన్నోవేషన్ విభాగంలో ఏజీహెచ్ఎస్ ఉల్వనూరు విద్యార్థి టి.నవ్యశ్రీ, మాథామెటిక్స్ ఫర్ హస్ విభాగంలో ఎహెచ్ఎస్ పార్కులగండి విద్యార్థి ఎ.అభినేలు గెలుపొందారు. ఇంకా అనేక విభాగాల్లో పలువురు విద్యార్థులు పలు పాఠశాలల నుంచి గెలుపొందగా, వారికి మంత్రి, విప్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.




## సందాని మృతికి సంతాపం

టేకులపల్లి, ప్రభాతవార్త:



గుండాల యంపీటీసి టిడిపి సినియర్ నాయకులు ఎస్‌కె సందాని గుండాల నుండి కొత్తగూడెం వెళ్తున్న క్రమంలో అనిశెట్టిపల్లి సమీపాన గుండె పోటుతో మృతి చెందారు. ఎస్‌కె సందాని ప్రజల మనిషి అని మృదుస్వాభావి అని ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటంలో అండగా ఉండే సందాని మృతికి న్యూడెమోక్రసి పార్టీ సంతాపం తెలియజేస్తుందని సీపీఐ ఎంఎల్‌న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరావు అన్నారు. పీవైఎల్ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి భానుచందర్‌లు పిడిఎస్‌యు నాయకులు ప్రఘాడ సానుభూతి తెలిపారు.

## కోయగూడెం ఉపరితల గనిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త:

కోయగూడెం ఉపరితల గనిలో రాజ్యాంగ దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ఏరియా జి.యం. ఎం.షాలేం‌రాజు రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొని రాజ్యాంగం యొక్క అవశ్యకతను వివరించారు. రాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్ అధ్యక్షతన రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని అని అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదేనని, మన రాజ్యాంగాన్ని రూపొందించడానికి 1947లో ముసాయిదా కమిటీ ఏర్పడిందని దినికి అంబేద్కర్ అధ్యక్షులుగా ఉన్నారని, రాజ్యాంగంలో 395 ఆర్టికల్ 8వ షెడ్యూల్స్ 22 భాగాలుగా ఉన్నాయని అన్నారు. భారత రాజ్యాంగం 26 జనవరి 1950న అమల్లోకి వచ్చిందని అన్నారు. ఆనంతరం సింగరేణి ఉద్యోగులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఓసి మేనేజర్ సౌరబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ కె.యస్ న్ రాజు, సీనీయర్ పర్సనల్ అధికారి పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో మార్గదర్శిని ప్రతిభ




ఇల్లెందు, ప్రభాతవార్త :

గత మూడు రోజులుగా ఇల్లెందులోని సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఇల్లెందులోని మార్గదర్శిని ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. మొత్తం ఏడు విభాగాల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరగగా జిల్లా నుంచి వివిధ ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల నుంచి 674 ప్రాజెక్టులు వచ్చాయి. ఏడు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థులకు అందించారు. అందులో భాగంగా మార్గదర్శిని విద్యార్థులు సయ్యద్ నఫీజా, ఎం.సిద్దార్థ, ఓ.అజయ్‌లు ఆరోగ్య మరియు పరిశుభ్రత, సమకాలీన ఆవిష్కరణలలో చారిత్రక అభివృద్ధి, పర్యావరణహితం విభాగాల్లో వరుసగా 3 ద్వితీయ బహుమతులను సాధించి తమ ప్రతిభను చాటారు. బహుమతులను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణ(ఆర్కే), ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మంత్రి రాకతో మోటార్‌సైకిల్ ర్యాలీ



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు వస్తున్న జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవిత, విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియలకు స్వాగతం పలికేందుకు టీఆర్ఎస్ శ్రేణులు ఇల్లెందు పట్టణంలో శనివారం భారీ మోటార్‌సైకిల్ ప్రదర్శన నిర్వహించారు. కరెంట్ ఆఫీస్ నుంచి సింగరేణి ఉన్నత పాఠశాల వరకు భారీ ఎత్తున నిర్వహించి స్వాగతం పలికారు.

## సింగరేణిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



ఇల్లెందు, ప్రభాతవార్త :

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి ఇల్లెందు ఏరియాలోని డిపార్ట్‌మెంట్లు, గనుల్లో శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏజీఎం (ఇఅండ్ఎం) జి.ప్రభాకరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం పర్చేజ్ విజయశేఖరబాబు, జేకే ఓసీ మేనేజర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీహరి, పిట్ కార్యదర్శి సంజీవరావులు పాల్గొన్నారు.

## అటవీశాఖకు అండగా పోలీస్‌శాఖ

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:



విధి నిర్వహణలో అటవీశాఖకు అండగా పోలీస్ శాఖ ఎప్పుడూ ఉంటుందని సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ కార్యాలయంలో అశ్వారావుపేట, దమ్మపేట అటవీ రేంజ్ పరిధిలోని సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు వారి యొక్క రోజువారి విధి నిర్వహణలో పోలీస్ వారి సహకారం ఉంటుందని తెలిపారు. పోడు భూములు, అటవీ భూముల విషయంలో చట్టబద్ధంగా విధి నిర్వహించే సమయంలో ఎటువంటి ఆటంకాలు కలిగినా వారికి పోలీస్ వారి తోడ్పాటు ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రేంజర్ అబ్దుల్‌రెహ్మాన్, ఎస్ఐలు సాయికిషోర్, శ్రావణ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీచేసిన తహశీల్దార్

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:



మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను తహశీల్దార్ చల్లా ప్రసాద్ శనివారం పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్నిపోలింగ్ బూత్‌ల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం, సవరణలు జరుగుతున్నాయని ఇందులో బూత్ ఆఫీసర్‌ల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. 18సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ పద్మావతి, ఉన్నారు.

## ఎన్ఆర్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి:ఎంఇఓ

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:

రానున్న మార్చిలో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే వారి వివరాలతో 28,29తేదీల్లో జరిగే ఎన్ఆర్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని ఎంఇఓ పి కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్, బిసి గురుకులం, ముస్లిం మైనార్టీ పాఠశాలల వారు స్థానిక ఎంఆర్‌సిలో హాజరు కావాలన్నారు. 5సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో ఈ వెరిఫికేషన్ ఉంటుందని కావున ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకూ జరిగే కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## బీసీ రత్నప్ప కుంభార్ సేవలు అభినందనీయం

సత్తుపల్లి, నవంబర్ 26, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులుగా విశేష ప్రతిభ కనబరిచిన న్యాయ నిపుణులు రాజ్యాంగ తుది ప్రతి పై సంతకం చేసిన ఏకైక బీసీ కులస్థుడు రత్నప్ప కుంభార్ మహా రాష్ట్ర కుమ్మరి కులానికి చెందిన ఆయన సేవలు అభినందనీయమని తెలంగాణ కుమ్మరి సంఘం 880/ 2014 రాష్ట్ర అధ్యక్షులు నేధునూరి కనకయ్య జనరల్ సెక్రటరీ కొల్లూరు అనీల్ కుమార్‌లు అన్నారు. భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన సేవలు గుర్తు చేసుకోవడం నేటి యువతకు మరియు కుమ్మరి కుల ఔన్నత్యాన్ని, ప్రతిభా పాఠవాలను దేశ చరిత్రలో నిలపడం అభినందనీయమని వారు అన్నారు. బీసీ రత్నప్ప కుంభార్ స్ఫూర్తి కుమ్మరి కుల విద్యార్థినీ, విద్యార్థులు, యువత ప్రతిభతో అన్ని రంగాలలో రాణించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అ సోసియేషన్ అధ్యక్షులు మల్లికంటి సిద్దయ్య, లీగల్ అడ్వైజర్ మలికంటి వెంకన్న, కోశాధికారి నెమలికొండ ప్రభాకర్, ముఖ్య సలహాదారు తిగుళ్ల యాదగిరి, ప్రచార కార్యదర్శి చక్రపు త్రిమూర్తులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లిలో పోడు భూముల గ్రామసభ విజయవంతం

కామేపల్లి.: కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో పోడు భూముల గ్రామసభను శనివారం నిర్వహించారు. సభలో సర్పంచ్ నిక్కిలి కళావతి, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, అటవీ హక్కుల కమిటీ అధ్యక్షుడు నిక్కిలి నాగేశ్వరావు, మండల పంచాయితీ అభివృద్ధి అధికారి పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపివో జీవిఎస్, పంచాయితీ కార్యదర్శి తంబళ్ల రమేష్, కెప్టెన్‌బంజర పంచాయతీ కార్యదర్శి భాస్కర్, ముచ్చర్ల పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, గ్రామ పెద్దలు తోటకూరి శివయ్య, అటవీ హక్కుల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, పోడు భూముల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తీరేంతవరకు పోరాడుతాం





***దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :***

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో దినసరి కార్మికులుగా పనిచేస్తున్న వర్కర్లు గత 30 రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో బిక్షాటన ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి డిసిసిబి బ్యాంక్ సెంటర్ వరకు ర్యాలీ జరిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల సముదాయాలవద్ద బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంగీలాల్, ముఖ్య సలహాదారులు నాగేశ్వరరావులు మాట్లాడారు. తమ న్యాయమైన సమస్యలు తీర్చేంతవరకు నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికే 30 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క ప్రభుత్వ అధికారి కూడా తమ పట్ల స్పందించడంలేదన్నారు. ' చేసిన పనికి న్యాయంగా రావాల్సిన జీతాలే కదా చెల్లించమనేది ' అంటూ అధికారులను నిలదీశారు. ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం అంకంపాలెంలో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన కార్యక్రమం చేపట్టిన సంగతి గుర్తు చేశారు. ఆ తర్వాత జిల్లా కలక్టర్ కార్యాలయం ముందు అన్ని జిల్లాల వర్కర్లుతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించి జిల్లా కలక్టర్‌కు వినతి పత్రం అందించామని తమ గోడు వినిపించామని తెలిపారు. ఐనప్పటికీ ఐటిడిఏ అధికారులకు ఏ మాత్రం చలనం లేదన్నారు. నెల రోజులుగా విధులకు హాజరుకాకుండా నిరసనలో ఉంటే వసతి గృహాలలో వంటలు ఎలా ఉన్నాయి...? శానిటేషన్ ఎలా ఉంటుంది...? అపరిశుభ్రంగా ఉన్న తరగతి గదులలో గిరిజన విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నారా....? అనే అంశాలను గాలికి వదిలేశారు. సహజంగా దినసరి వర్కర్లు ఒక్కరోజు లేనప్పుడు అపరిశుభ్రంగా ఉంటుందని మండిపడే అధికారులు ఇప్పుడు ముక్కున వేలేసుకొని ఉంటున్నారెందుకని దినసరి కార్మికులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న న్యాయమైన నిరసన ప్రభుత్వ అధికారుల దృష్టికి రాకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్పందించక పోతే రాజదానిలో భారీగా నిరసన ర్యాలీ చేపడతామని హెచ్చరించారు. మా సమస్యల పరిష్కారం జరిగేంతవరకు రోజుకోవిధంగా నిరసన చేస్తామని , తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా వర్కర్లు కాంతమ్మ, శాంతమ్మ, ఆదెమ్మ, నాగమణి, ఇర్పా నాగమ్మ, సుబ్బారావు, శ్రీను, దాసు, వెంకన్న, జెట్టి వెంకటేష్, మడివి వెంకట్, భాస్కర్, చంద్రం తదితరులు ఉన్నారు.

# ఆయిల్ ఫ్యాక్టరీలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలి



***దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :***

మండలంలో ఉన్న అప్పారావుపేట పామాయిల్ కర్మాగారంలో నిత్యం రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రాష్ట్ర ఆయిల్‌ఫైడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణా రెడ్డికి శనివారం వినతి పత్రం అందించారు. శనివారం అశ్వారావుపేట జోన్ పర్యటనకు విచ్చేసిన చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం వందలాది మంది రైతులు వివిద ప్రాంతాలనుండి పామాయిల్ గెలలను ఫ్యాక్టరీకి తీసుకువస్తున్న క్రమంలో విశ్రాంతి తీసుకోవడానికి సరైన వసతులు కల్పించాలని ఆయిల్‌ఫెడ్ చైర్మన్‌ను కోరారు. ట్రాక్టర్ డ్రైవర్లకు టిఫిన్ క్యాంటీన్‌లు గానీ, త్రాగునీటి వసతి లేక అలమటిస్తున్నారని తెలిపారు, గెలలను ఫ్యాక్టరీలోకి తీసుకునే సమయంలో బార్‌కోడ్ సిస్టమ్ ను అవలంబించినట్లైతే రైతులకు ఎటువంటి అన్యాయం జరగదని ఆశాభావం వ్యక్తం చేశారు. వీటితో పాటుగా ధరల నిర్ణయం పట్ల నిబద్ధత ఉండాలని, సక్రమంగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మేనేజర్ , డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

# ఆంజనేయ ఆలయంలో దుండగుల విధ్వంసం





***అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:***

పట్టణ సమీప నందమూరినగర్‌లో వేంచేసి ఉన్న హనుమాన్ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు విద్వంసం సృష్టించారు. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ ప్రహరీని, ఆంజనేయ స్వామివారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ నేపధ్యంలో ఆంజనేయ భక్తులు శనివారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కిషోర్‌కు ఫిర్యాదు చేశారు. ఆంజేయ స్వామి ఆలయంలో ఇటీవల కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా గత మంగళవారం ఆలయాన్ని ముస్తాబు చేసి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కాగా 25వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడి వద్ద గల విగ్రహాన్ని, ప్రహరీని ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా హేయమైన చర్య అని ఇటువంటి చర్యల వలన ఒకవర్గంపై దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన సమాజంలో అలజడి సృష్టించాలని భావిస్తున్నట్లుగా ఉందని అన్నారు. కావున ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా నిందితులపై తగు చర్యలు తీసుకోవాలని ఆంజనేయ భక్తులు ఫిర్యాదులో కోరారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో హైస్కూల్ విద్యార్థి ప్రతిభ

***అశ్వారావుపేట టౌన్, నవంబర్ 26 ప్రభాతవార్త:***




ఇల్లందు సింగరేణి పాఠశాలలో 24, 25,26 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబర్చాడు. పాఠశాలకు చెందిన వి అఖిల్ సీనియర్స్ విభాగంలో 3వ స్థానం సాధించాడు. ఈ ప్రదర్శనలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలతో పాటు కెజిబివి, గురుకులాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు గైడుగా వ్యవహరించగా సైన్స్ ఉపాధ్యాయులు పి రాంబాబు, ఎం మధుసూధన్‌రావు, కె అప్పారావు, జివిఆర్ ప్రసాద్, విష్ణుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభలు జయప్రదం చేయాలి



***అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:***

డిసెంబర్ 13 నుండి 16వరకూ హైద్రాబాద్‌లో జరిగే ఎస్ఎఫ్ఐ 17వ మహాసభలు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు పిట్టల అర్జున్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వికెడివిఎస్ కళాశాలలో నూతన విద్యా విధానం ఓ పరిశీలన అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. విద్య కార్పొరేటీకరణ, వ్యాపారీకరణ, కాషాయికరణను ప్రోత్సహించే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేయాలని కోరారు. మహాసభలో దేశ విద్యారంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళపై అనేక తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఓటుహక్కు ప్రతి పౌరుని బాధ్యత: జేసి

***అన్నపురెడ్డిపల్లి, నవంబరు 26, ప్రభాతవార్త***




18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు ధరఖాస్తు చేసుకోవాని, ఓటుహక్కు ప్రతి పౌరుని బాధ్యతని జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు అన్నారు. రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకుని మండలంలోనిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను శనివారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. అబ్బుగూడెం,రాజాపురం, అన్నపురెడ్డిపల్లి లలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటరు లిస్టులలో మరణించిన, వలస వెళ్ళిన వారి పేర్లను తొలగించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోనికస్తూర్భాగాంధీ బాలికల కళాశాలలో విద్యార్థినిలతో కలిసి మద్యాహ్న భోజనం చేశారు. కళాశాలలో వసతులు, సమస్యలపై విద్యార్థినిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జే.సి వెంట డిప్యూటీ తహశీల్దార్ రాం నరేష్, ఆర్.ఐమధు ఉన్నారు.

## దినసరి కార్మికుల భిక్షాటన




***దమ్మపేట, నవంబర్ 26 ప్రభాతవార్త:***

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి కార్మికులు శనివారం మండల కేంద్రం దమ్మపేట ప్రదాన సెంటర్‌లో భిక్షాటన చేస్తూ తమ నిరసనను తెలిపారు. పలు డిమాండ్‌ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న దినసరి కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన జరిపి భిక్షాటన చేశారు. దనసరి కార్మికులను పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని, సెలవులతో కూడిన మొత్తం 12నెలల జీతం తప్పకుండా ఇవ్వాలని, విధి నిర్వహణలో ఏ విధంగా మరణించినా కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని, 30శాతం పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని కార్మికులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవం



***అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 26 ప్రభాతవార్త:***

మాలమహానాడు ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. దిశ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు వేముల భారతి పాల్గొన్నారు సేటమాలపల్లిలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, కార్తీక్, బుడుపిటి సాయికుమార్, నందికోల వెంకట రామారావు, కాంతారావు, అల్లాడి లక్ష్మణరావు, మందపాటి రవి, మంగరాజు, సంతోష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**అశ్వారావుపేట రూరల్:** మండలంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కోరారు. ఈనెల 27, డిసెంబర్ 3,4 తేదీలలో జరిగే కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, తొలగింపు, అభ్యంతరాల కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు.

# సీనియర్ ఏజెంటును సన్మానించిన ఎల్.ఐ.సి. చైర్మన్

కారేపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త)

కారేపల్లికి చెందిన సీనియర్ ఎల్.ఐ.సి ఏజెంటు ఇందుర్తి సురేందర్‌రెడ్డి ఎల్ఐసి సంస్థ చైర్మన్ ఎం. ఆర్. కుమార్ ఘనంగా సన్మానించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో శనివారం జరిగిన సమావేశంలో వ్యాపారంలో ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను ఎల్ఐసి చైర్మన్ సన్మానించగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కారేపల్లికి చెందిన సురేందర్‌రెడ్డి అర్హత సాదించారు. 2013లో బెంగుళూరులో జరిగిన సమావేశంలో అప్పటి ఎల్ఐసి చైర్మన్ ఎస్.కె రాయ్ చేతుల మీదుగా సురేందర్‌రెడ్డి



సన్మానం పొందగా 9 ఏళ్ల తరువాత రెండవ పర్యాయం ప్రస్తుత చైర్మన్ ఎం.ఆర్.కుమార్, సౌత్‌సెంట్రల్ జోనల్ మేనేజర్ జగన్నాధ్‌లతో సన్మానం పొందారు. గత కొన్నేళ్లుగా ఎల్.ఐ.సి.లో పనిచేస్తూ మండలంలో భీమా గ్రామాలను గుర్తించటంతోపాటు ఎల్ఐసి ద్వారా సమాజ సేవా కార్యక్రమాల్లో సురేందర్ రెడ్డి చురుకుగా పాల్గొంటున్నారు. ఎల్ఐసి సంస్థ ఇచ్చిన టార్గెట్లను విజయవంతంగా పూర్తి చేస్తూ మంచి గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మెమెంటో కూడా అందజేసారు. సురేందర్ రెడ్డిని వరంగల్ డివిజన్ సీనియర్ మేనేజర్ ఎస్. థామస్, డివో శ్రీనివాస్,వైె వెంకటేశ్వరరావు, చిరంజీవి, కొత్తగూడెం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె, కామేశ్వరరావు, ఇల్లందు బ్రాంచ్ మేనేజర్ ప్రభాకర్, కొత్తగూడెం, ఇల్లందు బ్రాంచ్ అధికారులు, పాలసీదారులు సురేందర్‌రెడ్డిని అభినందించారు.




## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కారేపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త)

సింగరేణి మండలం గంపెల్లగూడెంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస యువజన విభాగం అధ్యక్షులు యర్రబెల్లి రఘు, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు వీరన్న (చక్రం), మండల తెరాస ఎస్సి సెల్ అధ్యక్షులు తిప్పారపు నాగేంద్రబాబు, యువకులు పాల్గొన్నారు.

## పోడు సాగుదారులకు హక్కుపత్రాలు



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 26

ఏజెన్సీ ప్రాంతాలలో పోడు సాగుచేసుకుంటున్న అన్ని వర్గాల ప్రజలకు కులాలకు అతీతంగా హక్కు పత్రాలను ఇవ్వడం కోసమే సర్వే నిర్వహించి గ్రామసభలు ఏర్పాటుచేస్తున్నారని ఎంపిపి మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. చీమలపాడులో శనివారం పోడు భూముల గ్రామసభ నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన రేంజర్ చలమల శ్రీనివాసరావుకు నివాళులర్పించారు అనంతరం ఎంపిపి మాట్లాడుతూ పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వడం కోసం ఇటీవల పోడు ప్రాంతాల్లో సర్వే చేసారన్నారు. ప్రధానంగా సర్వే చేసి గుర్తించిన భూములకు సంబందించి ప్రతి ఫైల్‌ను పరిశీలించి గ్రామసభ తీర్మానం ద్వారా ఆమోదం తీసుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోడుసాగుదారు లందరికీ పట్టాలిచ్చే క్రమంలో ముమ్మరంగా పనులు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, ఎంపిడీవో రాజారావు, ఎఫ్ఆర్సి కమిటిచైర్మన్ అజ్మీర బిక్కులాల్, పంచాయతీ కార్యదర్శి జర్పుల సురేష్ పాల్గొన్నారు.

## నేటి నుంచి యేసుక్రీస్తు పుట్టుక నెల ప్రారంభం

వైరా,నవంబర్26,(ప్రభాతవార్త):

యేసుక్రీస్తు భూమి మీద జన్మించిన నెల సందర్భంగా క్రైస్తవ ప్రార్ధనా మందిరాలు, చర్చీలు, పూల, పేపర్ డెకరేషన్‌లతో రంగురంగు విద్యుత్ దీప కాంతులతో ప్రార్ధన మందిరాలు మరింత శోభను సంతరించు కున్నాయి. జాతి దేశ, రంగు కుల, మత వర్గ రహిత పండుగ సందర్భంగా స్టార్స్, శాంటాక్లాజ్ బొమ్మలు అలంకరణ సామాగ్రి విక్రయాలు జోరం దుకున్నాయి. క్రైస్తవులు ఎంతో పవిత్రంగా భావించే ఈ క్రిస్టమస్ మాసంలో నిత్యం ప్రత్యేక ప్రార్థనలు, గేయాలు ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో సర్వోన్నతుడైన యేసుక్రీస్తుని ఆరాధిస్తుంటారు. చర్చీలకు వచ్చే భక్తుల ఇళ్ళను సందర్శించేందుకు క్యారల్ పార్టీలకు సంఘ నిర్వాహకులు చర్యలు చేపడతారు. శుక్రవారం రాత్రి ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ప్రతిరోజు రాత్రి 10గంటల నుంచి వాహనాల్లో క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ భక్తుల ఇంటికి వెళ్ళి మహిళలు, యువకులు, పిల్లలకు శుభాకాంక్షలు చెబుతూ వారికి శుభాకాంక్షలు తెలపడంతో పాలు కానుకలు అందజేస్తుంటారు. పండుగ రోజైన డిశెంబర్25వ తేదీ వరకు ఈ క్యారల్ పార్టీలు, నూతన సంవత్సరం 2023 జనవరి15 వరకు ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటారు. నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలని లాంటివి మరెన్నో క్రీస్తు సందేశాలను పీఠాధిపతులు, ఫాదర్లు, మతపెద్దలు, సంఘ కాపర్లు, బోధిస్తుంటారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

వైరా,నవంబర్26,(ప్రభాతవార్త):



వైరాలో శాంతినగర్ సమీపంలో ఈ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం జరిగిన మండల పూజలో పాల్గొన్న మాల ధరించిన అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని వైరా మున్సిపాలిటీ 1వ వార్డు కౌనిసలర్ మరికంటి దేడికుమారి, శివ దంపతులు ఏర్పాటు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో దేడికుమారి, శివ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అయ్యప్పల పాదయాత్ర

కారేపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త)



సింగరేణి మండల పరిధిలోని గంగారం తండాకు చెందిన అయ్యప్పస్వాములు శనివారం కాలినడకను భద్రాచలం బయల్దేరారు. 15 మంది స్వాములు సుమారు 120 కిమీ లకు పైగా కాలినడకతో స్వామి వారిని దర్శించుకునే క్రమంలో పాదయాత్ర చేస్తున్నారు. గురుస్వాములు నునావత్ శ్రీను, భూక్యా చిట్టిబాబు, నూనావత్ బాలు, కిరణ్, అనిల్ స్వాముల ఆధ్వర్యంలో ఈ యాత్రను కొనసాగిస్తున్నట్లు గురుస్వాములు తెలిపారు.

## ఠాగూర్ విద్యాసంస్థల్లో రాజ్యాంగ దినోత్సవం

వైరా,నవంబర్26,(ప్రభాతవార్త):



స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎస్ఆర్ డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ వైరా నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ పివో లింగారావు అధ్యక్షతన జరిగిన సభలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని, అన్ని వర్గాల వారికి సమానమైన హక్కులు అవకాశాలు కల్పించే విధంగా రాజ్యాంగంలో అనేక అంశాలను పొందుపరిచారని, ఒక వ్యక్తి, ఒక ఓటు , ఒక ఓటు ఒక విలువ. సామాన్య పౌరుల ఉండి భారత రాష్ట్రపతి వరకు రాజ్యాంగం రీత్యా అందరికీ సమాన హక్కులు కల్పించబడ్డాయని, 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, పాల్గొన్నారు.

## గన్నవరంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**వైరారూరల్,నవంబర్26,(ప్రభాతవార్త):** వైరా మండలం గన్నవరం జెడ్పిహెచ్ఎస్‌లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. 1946 నవంబర్26న రాజ్యాంగ సభ, రాజ్యాంగాన్ని రూపొందించుకొని ఆమోదించబడిన ఈ రోజున రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నావ ఎని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ని స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించారు. తర్వాత రాజ్యాంగ పీఠికను ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, ఉపాధ్యాయులు యోహాన్, భవాని, సూర్యనారాయణ, రామకృష్ణస్వామి, నర్సింహారావు, అంగన్‌వాడి సిబ్బంది, అనిత, నర్సమనమ, పుష్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారత రాజ్యాంగం

కారేపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త)



అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా, భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలిచిందని ఎల్హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలాబాయి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనితాబాయిలు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం కారేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పూలమాల వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిఖిత రాజ్యాంగాలలో భారత రాజ్యాంగం పెద్దదని, భవిష్యత్‌ను ఊహించి ముందస్తుగానే రాజ్యాంగంలో పొందుపరచటం వల్ల అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్‌పిఎస్ మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు విజయాబాయి, జిల్లా ప్రధానకార్యదర్శి మాన్‌సింగ్ నాయక్, మండల ఎల్హెచ్‌పిఎస్ అధ్యక్షులు గుగులోతు రమేష్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు మూడు రమేష్‌నాయక్, ప్రధానకార్యదర్శి ప్రసాదనాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



కారేపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త)

సింగరేణి మండలం చిన్నతండాలో ఇటీవల మృతి చెందిన గుగులోతు భద్రు కుటుంబానికి ఎల్హెచ్‌పిఎస్ రంజిత్‌నాయక్ ఆధ్వర్యంలో బియ్యం, వంట సామాగ్రిని వితరణగా అందజేసారు ఈ కార్యక్రమంలో ఎల్హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీలబాయి.జిల్లా మహిళా అధ్యక్షురాలు అనిత, కారేపల్లి మండల అధ్యక్షులు రమేష్‌నాయక్, ప్రసాదనాయక్, విజయాబాయి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

# పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయండి

పెనుబల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త)
ప్రభుత్వ పాఠశాలలు తెరచి ఆరు నెలలు గడిచినప్పటికీ ఇప్పటి వరకు పాఠశాలలకు ఎటువంటి గ్రాంట్లు మంజూరు కాకపోవడం వలన పాఠశాలల నిర్వహణ ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక భారంగా మారిందని "యూటిఎఫ్ మండల అధ్యక్షులు జి. వీరస్వామి, ప్రధాన కార్యదర్శి ఎన్. హెచ్. ప్రసాద్‌లు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంక్షోభాన్ని నివారించాలంటే ప్రభుత్వం వెంటనే పాఠశాలల యొక్క గ్రాంట్లు, టీఎల్ఎం గ్రాంట్లు విడుదల చేయాలని, ఉపాధ్యాయ సిబ్బంది యొక్క జీపిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్, టీఎస్‌జీఎల్ఐ లోన్లు, పిఆర్‌సి ఏరియర్స్, సరెండర్ లీవ్ బిల్స్, మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు తదతర నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఎఫ్ఎల్ఎన్‌పై వేసిన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులు వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు కె. రంగబాబు, పి. ప్రశాంతి, బి. కృష్ణారావు, కె. నాగేశ్వరరావు, జి. హనుమంతు, జి. రవికుమార్, టి. మురళీకృష్ణ, బి. వెంకటేశ్వర్లు, జి. విజయలక్ష్మి, సిహెచ్. రాధ, కె. నాగరాజు, ఎస్. పుల్లారావు, ఎం. రాము, కెఎస్ఎస్. రాజు, జే. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల నిర్వహణ గ్రాంటును విడుదల చేయాలి

తల్లాడ, (ప్రభాతవార్త), నవంబర్ 26
పాఠశాల నిర్వహణ గ్రాంటును వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తల్లాడ మండల అధ్యక్షులు బి పర్యానాయక్, ప్రధానకార్యదర్శి బాల్లెపోగు సుదాకర్ డిమాండ్ చేసారు. విద్యాసంవత్సరం ప్రారంభమై ఆర్నెల్లు గడిచినా పాఠశాల నిర్వహణ గ్రాంటును నేటికి విడుదల చేయలేదని, జిపిఎఫ్‌లోన్లు, టిఎస్ జిఎల్ఐలోన్లు, పిఆర్‌సి ఏరియర్స్, సరెండర్ లీవ్ బిల్స్, మెడికల్ రీయంబర్స్‌మెంటు బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసారు బోధనాభ్యాసన సామాగ్రి కొనుగోలు, లైబ్రరీ, లేబోరేటరీ తదితర అవసరాలకు నిదుల కొరత ఇబ్బందికరంగా ఉంటుందని తెలిపారు అందుకే పాఠశాల గ్రాంటును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె శ్రీకాంత్, జి పాపయ్య, జి ప్రగతి కుమారి, ఇ సమ్మయ్య, ఎస్‌కె రఫీ, పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కోట్లాది ప్రజల ఆశయాలకు ప్రతిబింబం భారత రాజ్యాంగం



తల్లాడ, (ప్రభాతవార్త), నవంబర్ 26
రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధి విధానాలు చట్టసభల రూపకల్పనే కాదని, అది కోట్లాది ప్రజల ఆశయాలకు ప్రతిబింబమని సర పంచ్ సంధ్యారాణి తెలిపారు. తల్లాడ మేజర్ పంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ హక్కులను, బాధ్యతలను కల్పిస్తూ దేశంలోని ప్రభుత్వాల పనితీరును నిర్దేశించే ఆదేశిక సూత్రాలను విపులీకరించటం జరిగిందన్నారు. భారత దేశంలో లౌకిక సామ్యవాద ప్రజాస్వామ్యం గణతంత్ర దేశం, స్త్రీ, పురుషులు సమానమన్న భావన రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. దీనికోసం ప్రత్యేక నిబంధనలు అనగా పేద బలహీనవర్గాల అభ్యున్నతికి మహిళలు, పిల్లలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డు తెగలు రక్షణ సమాన అవకాశాలు కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉమ, పారా లీగల్ వాలంటీర్ గొల్లమందల పద్మ పాల్గొన్నారు.

## న్యాయ సేవల అధికారిక చట్టం పేదలకు వరం

అందరికీ అందుబాటులోకి న్యాయవ్యవస్థ నినాదంతో అమలుపరచబడుతున్న న్యాయ సేవల అధికారిక చట్టం పేదలకు ఒక వరం అని సర్పంచ్ సంధ్యారాణి అన్నారు. జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సుల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుందని, లోక్ అదాలత్‌లు నిర్వహించి న్యాయస్థానాలలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులను కోర్టు బయట సమగ్ర సత్వర శాశ్విత పరిష్కారాలను అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమ, ఎం.డి. అబ్దుల్లా మాలిక్, టి వేల్పాది హరిబాబు, యాకోబు, బాబూరావు, పారా లీగల్ వాలంటీర్ గొల్లమందల పద్మ, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంపై అవగాహన



కల్లూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని రామానగరంలో శనివారం సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఏసిపి వెంకటేష్ మాట్లాడుతూ కొత్త వ్యక్తులకు గదులు అద్దెకు ఇవ్వవద్దని, మద్యానికి యువత బానిస కావద్దని, గంజాయి, పేకాట, జూదం, కోడిపుంజులాట లాంటి కార్యక్రమాలకు అలవాటు పడవద్దని, అదే విధంగా కొత్త వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని, వాహనాలు కొన్నప్పుడు సరైన పత్రాలు ఉంటేనే లావాదేవీలు చేయాలని పేర్కొన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలతో జీవిస్తూ మెలుగుతూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి టౌన్ సీఐ కరుణాకర్, రూరల్ సీఐ హనోక్, కల్లూరు ఎస్సై కొండలరావులతో పాటు వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, తల్లాడ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును పరిశీలించిన ఆర్డీఓ

కల్లూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)
మండల పరిధిలోని పోలింగ్ బూత్‌లలో శనివారం, ఆదివారం ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి ఆయా గ్రామాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ పరిశీలించారు. తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ చంద్రుపట్లలో కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు నమోదు అవకాశం ఉందని, పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓ సహకారంతో నమోదు కార్యక్రమం చేర్పులు, మార్పులు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, బిఎల్ఓలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఆటో యూనియన్ అధ్యక్షులు



కల్లూరు, నవంబర్ 26, (ప్రభాతవార్త)
ఆటోలో పోగొట్టుకున్న పర్స్‌ను బాధితులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఆటో యూనియన్ అధ్యక్షులు సింగిశాల కోటిరత్నం. గురువారం తన ఆటోలో ప్రయాణించే ప్రయాణీకుడు పర్స్ పోగొట్టుకోగా ఆటోలో పర్స్ పడి ఉండటం గమనించిన కోటి రత్నం అందులోని ఆధార్‌కార్డు ద్వారా బాధితుని అడ్రస్ తెలుసుకుని పర్స్ వారికి అందజేశారు. పర్స్ పోగొట్టుకున్న వ్యక్తిది కృష్ణా జిల్లా, తిరువూరు గ్రామం కాగా ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సత్తుపల్లి వార్త



## అయ్యప్ప ఆలయానికి రూ. 1,11,118 విరాళం

సత్తుపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త):
సత్తుపల్లి పట్టణంలో వేంచేసి యున్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయానికి పట్టణానికి చెందిన వెల్లంకి పార్థసారథి, తారావాణి దంపతులు రూ. 1, 11,118 విరాళంగా శనివారం అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ మాట్లాడుతూ ఎంతో మంది భక్తుల ఆర్థిక సహకారంతో సుమారు రూ. 1 కోటి యాభై లక్షల ఖర్చుతో ఏకశిలా పదినిమిత్తంబడి నిర్మితమైన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సత్తుపల్లిలో నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేవాలయ అభివృద్ధికి భక్తులు తమ శక్తి కొలది విరాళాలు అందించడం సంతోషకరమన్నారు. వెల్లంకి పార్థసారథి, తారావాణి దంపతులు ఆలయ ధర్మ కర్తలుగా ఈ వారి వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరలింగేశ్వరరావు, బాబూరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ




సత్తుపల్లి, నవంబర్ 26, (ప్రభాతవార్త):
రాజ్యసభ సభ్యులు, విద్యాధికులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, హెటిరో ఫారాస్యూటికల్ కంపెనీ అధినేత మరియు సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, ఖమ్మం ఎంపీ బండి పార్థసారథిరెడ్డి సౌజన్యంతో సాయిస్ఫూర్తి ట్రస్ట్ మరియు దాసరి ప్రభాకర్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేయడం జరిగింది. ఎంపీ బండి పార్థసారథిరెడ్డి వర్చువల్ రియాలిటీ సిస్టం ద్వారా మాట్లాడుతూ వేంసూరు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ అందించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలియజేశారు. ఎంపీగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తన గ్రామ ప్రజలు చూపుతున్న ఆదరణకు తాను ఎంతో సంతోషిస్తున్నాని ఎంపి బండి పార్థసారథిరెడ్డి తెలియజేశారు.

## ఓసీలో రూ. 27 లక్షల విలువైన యంత్రం ప్రారంభం

సత్తుపల్లి, నవంబర్ 25, (ప్రభాతవార్త):
సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీ నందు రూ. 270,500 విలువ కలిగి 13 టన్నుల సామర్థ్యం కలిగినటువంటి ఈ యంత్రాన్ని కొత్తగూడెం సింగరేణి ఏరియా జీఎం జక్కం రమేష్ ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ ఓసీలో బొగ్గు ఉత్పత్తి వేగవంతం చేయడానికి ఈ యంత్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ యంత్రం ద్వారా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై. రఘురామిరెడ్డి, కిష్టారం పీవో నర్సింహారావు, మనేజర్ వెంకటేశ్వర్‌రావు, పీఈలు రమణరావు, లక్ష్మణమూర్తి, ఫిట్ సెక్రటరీలు (టీబీజీకెఎస్) గద్దె మురళీ కృష్ణ, సీనియర్ పీవో విజయ్ సందీప్, కంపెనీ సర్వేస్ ఇంజనీయర్‌లు బషీర్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు మృతి

తల్లాడ, (ప్రభాతవార్త), నవంబర్ 26
తల్లాడ పంచాయతీ పరిదిలో వివిధ సంఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. మండల గౌడ సంఘ మాజీ అధ్యక్షులు గుండ్ల కిష్ట గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. మరోక సంఘటనలో తల్లాడ సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల సత్యం తల్లి నరసమ్మ మరణించారు. ఈ సందర్భంగా తెరాస నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# కేంద్ర బిజేపి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలి : జ్యోతి

*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:* వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర బిజేపి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి పిలుపు నిచ్చారు. డిసెంబర్ 29,30,31 తేదీల నందు ఖమ్మం నగరంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహసభలను పురస్కరించుకుని శనివారం మూటాపురం గ్రామం నందు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటి అధ్యక్షుడు కేవి రామిరెడ్డి అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశం లో వ్యవసాయరంగ సంక్షోభం-



పరిష్కారాలు అనే అంశం పై ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.జ్యోతి ప్రసంగించారు. ఈ సెమినార్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ మాట్లాడుతూ రాభోయే రోజులలో పాలేరు నియోజకవర్గంలో మౌలిక మార్పులకు ప్రజలు శ్రీకారం చుట్టాలని వారు చెప్పారు. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు రచ్చా నర్సింహరావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఇంటూరి శేఖర్, ఐద్వా జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మీ, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దుగ్గి వెంకటేవ్వర్లు, సంఘం నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, గుగులోత్ వీరు, ఏలూరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడు మద్దినేనికి కన్నీటి వీడ్కోలు

*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :* చావా వెంకటేశ్వరరావు రావూరి బుచ్చి రామయ్య, ఆళ్ళ సీతారామయ్య మోసిన కమ్యూనిస్టు జెండాను భుజం మీద వేసుకొని మోసిన మద్దినేని వీరభద్రం, సీపీఐ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు చావా వెంకటేశ్వరరావు స్పూర్తితో సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శిగా, వార్డు సభ్యులుగా సొసైటీ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుతం గ్రామ రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ వ్యవహరిస్తున్నారు. ఆయన పేద ప్రజల కోసం ఎంతమంది అధికారులతో మాట్లాడి సమస్యలు పరిశీలించిన ఆయన మరణం వార్త తెలుసుకున్న గ్రామ ప్రజలు కన్నీటి శోకంలో ఉన్నారు. స్దానికుల ద్వారా తెలుసుకున్న సీపీఐ పార్టీ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీపీఐ



రాష్ట్ర నాయఽకులు మహామ్మద్ మౌలానా, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్‌కృష్ణ శనివారం వీరభద్రం భౌతికకాయాన్ని సందర్శించి సీపీఐ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జన్మత: కమ్యూనిస్టు లక్షణాలను ఉనికి పుచ్చుకున్న వీరభద్రం పేదల పక్షాన నిలిచి నమ్మిన సిద్దాంతం కోసం తుది శ్వాస వరకు పోరాడరన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి చీమ రామకృష్ణ, సీపీఐ జిల్లా కౌనినసల్ సభ్యులు దంతాల బాలరాజు,



టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, రైతుబంధు సమితి మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ, ఎంపీపీ మంగీలాల్, కొప్పుల అశోక్, ఎంపీడీవో జయరాం, ఎంపీవో రాజేశ్వరి, కార్యదర్శి సునీత, చావా వెంకటేశ్వర రావు, సర్పంచులు కొండబాల వెంకన్న, గంటా నిర్మల, కృష్ణ, ఎంపీటసీలు గోళ్ళ రేణుక, లింగయ్య, అంబేద్కర్, కో ఆప్షన్ సైపుద్దీన్, ఇంటూరి వెంకటేశ్వరరావు, చావా వెంకట్రావు, యువ నాయకులు చావా రాజేష్, కాసాని శ్రీను, కొమ్ము బుచ్చి రాములు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం వర్తింపజేయాలి

*వైరా,నవంబర్26,ప్రభాతవార్త:* వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అమలు చేయాలని టియుడబ్ల్యూజె, ఐజెయు దళిత బంధు కమిటీ జిల్లా కన్వీనర్ సైదులు, కో కన్వీనర్ చెరుకుపల్లి శ్రీనివాసరావు కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాములునాయ క్ వినతిపత్రం అందజేశారు. దళితబంధు పథకం క్రింద జర్నలిస్టులకు దళిత బంధు రుణం అందేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె, ఐజెయు జిల్లా సహాయ కార్యదర్శి, ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు దాసరి శ్రీనివాసరావు, గద్వాల రవీందర్, ఆది శ్రీకాంత్, ప్రభాకర్, నవీన్, అతావుల్లా, గొల్లమందల బాబు, ప్రేమ్‌కుమార్, జర్నలిస్టులు మనోహర్, విజయ్, యోగానంద్, మెరుగు కృష్ణ, మోదుగు వినోద్, రవితేజ, కృష్ణ, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్‌క్లబ్‌ల సేవలు అమోఘం

*వైరా,నవంబర్26,ప్రభాతవార్త:* వైరా లయన్స్‌క్లబ్ గ్రేటర్ విజన్ క్లబ్ సేవలు అమోఘమని సేవా కార్యక్రమాల్లో మల్టిపుల్‌లోనే ముందుంజలో ఉన్నాయని 320ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు తెలిపారు. . వైరాలో పలు సేవా కార్యక్రమాలను చేశారు. గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులకు హైదరాబాద్ ఆపరేషన్స్ నిమిత్తం రూ.60వేల చెక్కును అందించారు. న్యూలిటిల్ ఫ్లవర్స్ స్కూల్ నందు విద్యార్థులు నైపుణ్యం కోసం మేలుకొవలు గురించి ప్రచురించిన బుక్స్‌ను విద్యార్థిని, విద్యార్థులకు అందించారు. వైరా కంటి ఆసుపత్రి నందు ఇద్దరు నిరుపేద మహిళలకు కుట్టుమిషన్ అందించిన అనంతరం వాసవి కళ్యాణ మండపంలో నిరుపేద మహిళకు కుట్టుమిషన్‌ను మాదినేని సునీత చొరవతో డాక్టర్ కాపా మురళీకృష్ణ, నంబూరి మధు, లయన్స్ సభ్యులు కలిసి రూ.15వేలు, ఐటి విద్యార్థినికి జిల్లా గవర్నర్ చేతుల మీదుగా అందించారు. అనంతరం మోహన్‌రావు మాట్లాడుతూ జిల్లా 320లో మల్టిపుల్‌లు కూడా వైరా లయన్స్‌క్లబ్ ముందంజలో ఉందని అన్నారు. జిల్లాలో కొత్త క్లబ్‌లు కూడా అనేక సేవా కార్యక్రమాలు అందిస్తూ పేద ప్రజలకు నిరుపేదలకు వారి సేవల ద్వారా ఉపయోగపడుతున్నాయని తెలిపారు. విద్యాట్రస్ట్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు సాయం అందించడంలో క్లబ్ జిల్లాలోని ప్రథమసానతనంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రామానుజచార్యులు, గోవిందరాజులు, లగడపాటి ప్రభా కర్, వుండ్రు శ్యామ్‌బాబు, సత్యంబాబు, పెనుగొండ ఉపేంద్ర రావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, తోటకూర శ్రీకాంత్, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, వై.బుచ్చిరామారావు, గజ్జల కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



*ముదిగొండ,నవంబర్ 26, ప్రభాతవార్త :* ముదిగొండలోని భారత రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాలన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్యం అనంతరం ఏకతాటిపైకి నడిపించడంలో మన రాజ్యాంగం కీలక భూమిక పోషించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సూర్యనారాయణ, ఎంఈవో రామాచారి, ఏపీయం చిన్నవెంకటేశ్వర్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వాసయ్య కుటంబాన్ని పరామర్శించిన ఎంపీ నామ

*ఖమ్మం రూరల్, ప్రభాతవార్త* :ఖమ్మం రూరల్ మండలంలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మాదాల వాసయ్య కుమారుడు నాగేశ్వరరావు ఇటీవల మరణించిన విషయం విధితమే. శనివారం వాసయ్య నివాసానికి వెళ్ళిన టిఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత ఎంపీ నామ నాగేశ్వరరావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, మారెమ్మ దేవస్థానం ఛైర్మన్ మట్టా వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ పడిగెల ఉపేంద్ర, గ్రామశాఖ అధ్యక్షుడు రామగిరి వెంకన్న, కార్యదర్శి ప్రసాద్, నామా సేవా సమితి సభ్యులు మునిగంటి భార్గవ్ టెలికాం అడ్వైజరి కమిటీ సభ్యులు ఉప్పనూతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ స్పూర్తిని అలవర్చుకోవాలి



*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:* భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రతి ఒక్కరు ఉపయోగించుకుంటూ రాజ్యాగ స్పూర్తిని చాటాలని నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య వెల్లడించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, మండల పరిషత్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది చేత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, ఎంపివో శివ, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, టైపిస్టు హుస్సేన్, మండల టిఆర్ఎస్ నాయకుడు వజ్జా శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:* ఈ నెల 27వ తేదీ ఉదయం 10గ ంటలకు నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హాల్ నందు మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. శనివారం నేలకొండపలి ్ల నందు స్దానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ



సమావేశంకు టిఆర్ఎస్ పార్టీ ఎంపిటిసి మెంబర్‌లు. గ్రామ సర్పంచ్‌లు, మండల టిఆర్ఎస్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, టిఆర్ఎస్ నాయకులు, కందాళ అభిమానులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:* భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు శనివారం నేలకొండపలి ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు ఆకళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్ మాట్లాడుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం రాజ్యాంగం ద్వారానే లభించాయని ఆయన చెప్పారు. అధ్యాపకులు, విద్యార్దులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, గురవయ్య, రమాదేవి, సూర్యప్రకాష్, తిలక్, అరుణ, కళ్యాణి, భాస్కర్, రవి, శివ, నాగశ్రీ, లక్ష్మణ్, బాలకృష్ణ, పాషా, వెంకటనారాయణ, లక్ష్మీ, రాఘవమ్మ, విద్యార్దినీ, విద్యార్దులు పాల్గొన్నారు.

# ప్రజలందరి సంక్షేమమే భారత రాజ్యాంగ లక్ష్యం

**- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రాధారాణి**



*కొత్తగూడెం లీగల్, నవంబర్ 26 - ప్రభాతవార్త:* భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించాని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పాలన న్యాయమూర్తి డాక్టర్ జి.రాధారాణి పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం కోర్టులలోని నిర్మించిన జిల్లా న్యాయమూర్తుల సమావేశ మందిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని న్యాయమూర్తులను, న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. అంబేద్కర్ నేతృత్వంలో ఏఉర్పడిన భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ ప్రపంచంలోనరి పలు దేశ రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని దేశ పౌరులందరికీ సమాన వికాసానికి తోడ్పడే విధంగా రూకల్పన చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జావీద్, న్యాయమూర్తులు శ్యాం, బార్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, మాజీ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, జిల్లాలోని న్యాయమూర్తులు భానుమతి, నీరజ, రామారావు, కే.దీవ, నీలిమ, ముకేష్, ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రైసైకిల్, వినికిడి పరికరాలు పంపిణీ చేసిన హైకోర్టు జడ్జి

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 26 - ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ రాధారాణి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్‌ల చేతుల మీదుగా అందించారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జీలు మహ్మద్ అబ్దుల్ జావీద్‌పాషా, బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఓటర్ నమోదుపై అవగహన

**-అవగాహన కల్పించిన తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు 18 సంత్సరాలు నిండిన విద్యార్థులకు ఎన్‌ఎస్‌ఎస్ తరపున ఓటర్ నమోదుపైన అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఓటు హక్కు విలువ, ఓటు వేసే విధానం, గరుడ యాప్‌పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. నవంబర్ 25, 26, డిసెంబర్ 3,4 తారీఖులలో కొత్త ఓటర్ నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ కలదని విద్యార్థులందరూ తమ ఓటు హక్కు నమోదును వినియోగించుకోగలరని కోరారు. ఈ సందర్భంగా 300 మంది విద్యార్థులకు ఫామ్ 6 అందజేశారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1అండ్2 పిఓలు, ఎస్.శ్యామ్‌ప్రసాద్, డి.వీరన్న, అధ్యాపకులు నరేందర్‌రెడ్డి, వి.కామేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆదివాసీ, గిరిజనులకు అందుబాటులో అన్ని రకాల వైద్యసేవలు

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం ప్రభాతవార్త:* ఏజెన్సీ మండలాల్లోని మారుమూల గిరిజన గ్రామాలలో నివాసం ఉంటున్న ఆదివాసీ గిరిజన కుటుంబాలకు అన్ని రకాల సౌకర్యాలతో వైద్యం అందించడానికి భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ అన్నారు. శనివారం సాయంత్రం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి వివిధ వార్డులను ఆయన పరిశీలించారు. అంతకుముందు గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసే రూ.30లక్షల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్‌ను, రూ. 3.15 లక్షల వ్యయంతో



నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.16.50 వేల వ్యయంతో కొత్తగా మరమ్మతులు చేస్తున్న రక్తనిధి కేంద్రం, లాబరేటరీ, అలాగే రూ.28 లక్షలతో నిర్మిస్తున్న వంట షెడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైరింగ్ ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నందున వాటికి బాక్కులు ఏర్పాటు చేయాలని, రక్తనిధి కేంద్రం, లాబరేటరి మరమ్మతులప్పుడు ఫ్లోరింగ్ పాడు కాకుండా చూడాలని, పనికిరాని వస్తువులు ఏమైనా ఉంటే పది రోజుల్లో తీయించాలని, ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు. ఆర్ఓ ప్లాంట్ నుండి నీరు వృదా కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం మోగా సెంటర్, అల్ట్రా స్కానింగ్ గది పరిశీలించారు. వంట షెడ్డు నిర్మాణం తొందరగా పూర్తి కావాలని, అవసరమైతే వంట షెడ్డు పక్కనే మెడికల్ స్టాఫ్‌కు శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేకమైన హాలు కేటాయించుకోవాలని ఆయన అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మాత్రం వైద్యం అందించే విషయంలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా అన్ని రకాల వైద్యం అందించి ఆసుపత్రిపై నమ్మకం ఉండేలా డాక్టర్లు, సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా ఉండాలని అన్నారు. ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సౌజన్య, ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం టిఏ శ్రీనివాస్, డిఈ హారీష్,పాల్గొన్నారు.

## సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై వర్క్‌షాప్

*కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:* సింగరేణి సంస్థలో సేఫ్టీ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాంలో తగు సూచనలు, సలహాలపై ఒకరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు,. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌పై పలు సూచనలు చేశారు. ఏరియా జీఎం జక్కం రమేష్, సేఫ్టీ జీఎం కుమారస్వామి, డీవైజీఎం కోటిరెడ్డి, టీఎంఎస్ నుంచి ప్రభాకర్, మొగిలిపాక రవి, కస్పర్ల మోహన్, నాయిని సైదులు, లీలాకృష్ణ, కిషన్, కోళ్ల వెంకటేశ్వర్లు, బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.



# నర్సింగ్ వృత్తి బాధ్యతతో నిర్వర్తించాలి

**-డిఎం అండ్ హెచ్‌వో డా.దయానందస్వామి**

*భద్రాచలం, ప్రభాతవార్త :* మారుతీ నర్సింగ్ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్‌లో ఉద్యోగాలు ఎంపిక మరియు క్యాంపింగ్ సెర్మెని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా వైద్యశాఖాధికారి డా.దయానందస్వామి పాల్గొని మాట్లాడుతూ .. నర్సింగ్ వృత్తి పవిత్రమైనదని, బాధ్యతతో విధులు నిర్వహించాలని వారు సూచించారు. అనంతరం మారుతీ పారామెడికల్ కళాశల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. నర్సింగ్ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో అపారమైన ఉద్యోగ అవకాశాలు కలవని తెలియజేశారు. అదేవిధంగా క్యాంపస్ సెలక్షన్‌లో ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోట్రోలజీ హైద్రాబాద్‌లో 40 మంది నర్సింగ్ విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అనంతరం డా.చిరంజీవి మాట్లాడుతూ .. ప్రపంచంలో ఏఎల్‌జీ హెచ్‌వైడీ ప్రఖ్యాతి చెందిందని, విద్యార్థులు నైపుణ్యత పెంచుకోవాలని, విదేశాలకు వెళ్ళుటకు చొరవ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో.ఆర్డినేటర్ ఆఫ్ హస్పిటల్ సర్వీసు కొత్తగూడెం జీ.రవిబాబు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డా.ఎం.వీ.కోటిరెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో చింతూరు డా.పి.పుల్లయ్య, డా.బి.సుబ్బరాజు, డా.జీ.వీ.వీ. సుదర్శన్‌రావు, పీ.రమేష్, ఎస్.ఎన్.వీ.రామారావు, డా.పీ.రాజశేఖర్, డా.విజయరావు, టి.సిద్దులు, లయన్ వై.సూర్యనారాయణ, లయన్ ఏ.జగదీష్, డా.బి.రామరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555